CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 112 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | ఆదివారం 28 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :112 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SUN 28 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur






## ఇక్కడికి వచ్చిన ప్రతిసారి నాకు ఆనందంగా ఉంటుంది

- గండిపేటలో ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వార్షికోత్సవ కార్యక్రమం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు
- గండిపేటతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న వైనం
- పేద, అనాథ పిల్లలకు అండగా నిలిచేందుకే ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటు అని వెల్లడి
- సంస్థల నిర్వహణ ఘనత నారా భువనేశ్వరిదేనన్న ముఖ్యమంత్రి

**పెన్ పవర్ డెస్క్:**పేద, అనాథ పిల్లలకు ఉన్నత విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే గొప్ప సంకల్పంతోనే ఎన్టీఆర్ ట్రస్ట్‌ను స్థాపించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సమాజ సేవలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థలు నేడు ఎంతో మంది విద్యార్థులకు అండగా నిలుస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్ గండిపేటలోని ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ వార్షికోత్సవ కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గండిపేటతో తనకున్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "గండిపేటకు వచ్చినప్పుడల్లా నాకు చాలా

వివరాలు 2లో..



'రప్పా రప్పా నరుకుతాం' అంటే..

## రఫ్ఫాడిస్తాం

### వైసీపీ శ్రేణులకు అనిత వార్నింగ్



- ప్రపంచంలో ఎక్కడైనా పుట్టినరోజు కేకులను వేటకొడవళ్లు, తల్వార్లతో కట్ చేస్తారా? అని ప్రశ్నించిన అనిత
- జగన్ ఆదేశాల మేరకే జంతు బలులు జరిగాయని ఆరోపణ
- టీనేజ్ పిల్లలను ఉన్మాదులుగా చేసే ప్రయత్నం జరుగుతోందని మండిపాటు
- తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని సూచన

**పెన్ పవర్ డెస్క్:**రాజకీయ ముసుగులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్మాదపు చర్యలుకు దిగుతున్నారంటూ రాష్ట్ర హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పుట్టినరోజు వేడుకల పేరుతో సమాజంలో హానికరమైన సంప్రదాయాలను ప్రోత్సహించడం గర్హనీయమని ఆమె పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## జగన్ ఫ్లెక్సీకి మళ్లీ జంతుబలి..

### ఏడుగురిని అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు

- మేకపోతును బలి ఇచ్చి.. ఫ్లెక్సీకి రక్తాభిషేకం చేసిన వైసీపీ శ్రేణులు
- చోడవరం గ్రామంలో ఏడుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- దీని వెనుక ఎలాంటి ఉద్దేశాలు ఉన్నాయనే కోణంలో విచారణ




తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం చోడవరం గ్రామంలో చోటుచేసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వైసీపీ శ్రేణులు హద్దులు దాటి వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు దారి తీసింది. నిన్న రాత్రి వైసీపీ అధినేత జగన్ ఫ్లెక్సీ ముందు మేకపోతును బలి ఇచ్చి, ఆ రక్తంతో ఫ్లెక్సీకి అభిషేకం చేయడం తీవ్ర సంచలనంగా మారింది. '2029 గంగమ్మ జాతర రప్పారప్పా' అంటూ వీరు నినాదాలు చేశారు. అంతేకాదు, వీడియోలు

వివరాలు 2లో..



## రెండు సెకన్లలో 700 కి.మీ. వేగం...

### రవాణా టెక్నాలజీలో చైనా సంచలనం!

- మాగ్లెవ్ టెక్నాలజీలో చైనా సరికొత్త ప్రపంచ రికార్డులు
- కేవలం రెండు సెకన్లలో గంటకు 700 కి.మీ వేగం అందుకున్న రైలు
- మరో ప్రయోగంలో గంటకు 800 కి.మీ వేగంతో దూసుకెళ్లిన మోడల్
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరీక్షలు
- హైపర్‌లూప్, ఏరోస్పేస్ రంగాల్లో ఈ టెక్నాలజీ వినియోగంపై దృష్టి
- జపాన్ పేరిట ఉన్న పాత రికార్డులను అధిగమించిన చైనా

**పెన్ పవర్ డెస్క్:**రవాణా టెక్నాలజీలో చైనా మరోసారి ప్రపం చాన్ని నివ్వెరపరిచింది. అత్యంత వేగవం తమైన మాగ్నెటిక్ లెవిటేషన్ (మాగ్లెవ్) రైళ్ల ప్రయోగాల్లో సరికొత్త ప్రపంచ రికార్డులను నెలకొల్పింది. కేవలం రెండు సెకన్ల వ్యవధి లోనే గంటకు 700 కిలోమీటర్ల వేగాన్ని అందుకుని ఒక రికార్డు సృష్టించగా, మరో ప్రయోగంలో గంటకు

వివరాలు 2లో..

## రాజధాని రైతు హఠాన్మరణం...

### రైతు కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ఫోన్



- రాజధాని రైతు దొండపాటి రామారావు ఆకస్మిక మృతి
- మంత్రి నారాయణ సమావేశంలో గుండెపోటుతో కుప్పకూలిన వైనం
- మృతుడి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడిన సీఎం చంద్రబాబు
- ప్రభుత్వపరంగా ఆదుకుంటామని కుటుంబానికి భరోసా
- కుటుంబానికి అండగా ఉండాలని మంత్రి, ఎమ్మెల్యేకు సీఎం ఆదేశం

వివరాలు 2లో..

## ఆ పథకం రద్దు చేసి పేదల కడుపు కొట్టారు

- ఢిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశం.. హాజరైన సోనియా, రాహుల్, రేవంత్ రెడ్డి
- ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆగ్రహం
- దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఆరోపించారు.

వివరాలు 2లో..



## జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా?

- జగన్, కేసీఆర్ ఒకరింటికి మరొకరు వెళ్లి విందు భోజనాలు తిన్నారన్న జగ్గారెడ్డి
- ఇరు రాష్ట్రాల సమస్యలపై ఏనాడైనా చర్చలు జరిపారా అని ప్రశ్న
- వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై జగన్ ఎందుకు మాట్లాడటం లేదన్న జగ్గారెడ్డి

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# ప్రపంచానికి దిక్సూచి చైనా

సోవిట్ సోషలిస్ట్ నమూనా పతనం అనేది చైనా కమ్యూనిస్టు పార్టీ(సిపిసి)లో పెద్ద చర్చకు దారితీసింది. సిపిసి నాయకత్వం సోవియట్ మోడల్‌ని అనుసరించకుండా మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని, చైనాస్థానిక పరిస్థితులకు వర్తింపజేసే సోషలిస్టు నమూనాను ఎంచుకుంది. "చైనా లక్షణాలతో కూడిన సోషలిజం" అనే విధానాన్ని ఎంచుకుంది. అంటే మార్క్సిజం- లెనినిజం సిద్ధాంతం వెలుగులో చైనా దేశీయ లక్షణాలతో కూడిన సోషలిజం నమూనాను అమలు చేయాలని సిపిసి నిర్ణయించు కుంది. భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న వచ్చింది. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా 1, అక్టోబర్ 1949లో ఏర్పడింది. మన స్వాతంత్రం తర్వాత రెండు సంవత్సరాల 35 రోజులకు చైనా ప్రజా రిపబ్లిక్ ఏర్పడింది. రెండు దేశాలకు అనేక పోలికలు ఉన్నాయి. కానీ చైనా అమెరికాను సవాలు చేస్తుంది. ప్రపంచ జీవన వ్యయ పోలిక (పిపిపి)ని అనుసరించి అమెరికాను చైనా అధిగమించింది. అనేక రంగాలలో అమెరికాను చైనా దాటిపోయింది. కానీ భారత్‌లో దారిద్ర్యం, ఆకలి, అన్నదాతల ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగం, కాలుష్యం, పౌష్టికాహార లోపం, వెనక బాటుతం, విద్యారంగ దుస్థితి, పెచ్చరిల్లుతున్న నేరాలు, అనేక అసమానతలు తాండవిస్తున్నాయి. చైనా అత్యున్నత నాయకుడు డెంగ్ సియావో పింగ్ 1978లో ప్రారంభించిన "ఓపెనింగ్ అప్" కీలకమైన సంస్కరణలు చైనా సమగ్ర స్వరూపాన్ని సమూలంగా మార్చి వేశాయి. చైనా 85 కోట్ల మంది ప్రజల దారిద్ర్యాన్ని రూపుమాపింది. వారి ఆర్థిక సమగ్ర జీవన పరిస్థితులని సమూలంగా మార్చింది. ఇది ప్రపంచ మానవ అభివృద్ధిలో అసాధారణమైనది. 30 ఏండ్ల క్రితం ఆదేశ జనాభాలో 66శాతం ప్రజలు అత్యంత పేదరికంలో జీవించారు. అలాంటిది 2020 నాటికి చైనా ఆ దేశంలోని దారిద్ర్యాన్ని సంపూర్ణంగా నిర్మూలిం చింది. మొత్తం ప్రపంచ మానవాళి చరిత్రలో చైనా ప్రజల పేదరిక నిర్మూలన చారిత్రాత్మకమైన ఘట్టం. ఆశ్చర్యకరమైనదనీ ప్రపంచ ప్రముఖులు వర్ణిస్తున్నారు.అనేక దశాబ్దాలుగా ఆటోమొబైల్‌ను ఏలిన అమెరికా పచ్చిమయూరప్ ఆటో ఇండిస్ట్రీ చైనా పోటీకి బీటలు బారుతోంది. మొత్తం ప్రపంచ ఉత్పత్తిలో..స్టీల్ ఉత్పత్తిలో 53.9శాతం, సిమెంట్ ఉత్పత్తిలో 51.1శాతం, ఫెర్టిలైజర్స్, కెమికల్స్ లో 20- 30శాతం ఒక్క చైనాయే ఉత్పత్తి చేస్తున్నది. ప్రపంచంలోనీ హై స్పీడ్ రైల్ లైన్ మొత్తంలో ఒక్క చైనా 66శాతం కలిగి ఉంది. ప్రపంచ భారీ ఓడల నిర్మాణంలో చైనా ఒకటే 51శాతం నిర్మిస్తోంది. ప్రపంచ సముద్ర జలాల్లోకి వెళ్లే కొత్త భారీ ఓడల్లో సగం చైనా నిర్మించినవే. అవి కూడా ఏ దేశం నిర్మించనంత చౌకగా, నాణ్యంగా, గొప్ప సాంకేతికతతో చైనా నిర్మిస్తున్నది. రెండు దశాబ్దాల క్రితం ఓడల నిర్మాణంలో చిరునామాలేని చైనా దెబ్బకు అమెరికా పశ్చిమ యూరప్ షిప్ బిల్డింగ్ పరిశ్రమ కూలిపోగా, సౌత్ కొరియా జపాన్‌లు ఎదురీదుతున్నాయి. ఇండియా ఎక్కడో అడుగున ఉంది. సముద్ర జల రవాణాను వ్యూహాత్మకంగా విప్లవాత్మకంగా మార్చింది చైనా. అమెరికాను చైనా అనేక రంగాల్లో అధిగమించింది. మొత్తం ప్రపంచ ఉత్పత్తిలో 30 శాతం కేవలం చైనాదే అంటే ఆ దేశ ప్రగతి ఎంత వేగంతో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఆధిపత్యంలేని, అందరికీ సమానమైన న్యాయమైన బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థ నిర్మాణం కొరకు, మంచి మార్పుల కోసం ఒక ప్రభల శక్తిగా చైనా నిలబడింది. అమెరికా ఇంగ్లాండ్ పశ్చిమ యూరోప్, జపాన్ లాంటి ఆధిపత్య వలసవాదానికి పూర్తి వ్యతిరేకమైన ఒక బలమైన మృదువైన శక్తిగా దక్షిణ ఆఫ్రికా ఖండ, దక్షిణ అమెరికా, ఆసియా, పశ్చిమ ఆసియా, సెంట్రల్ ఆసియా దేశాలతో కలిసి నిలబడింది. మానవీయ జీవన విలువల ప్రమాణాన్ని నిర్ణయించడం కోసం ప్రపంచంలో ఎక్కడా లేని "సోషల్ క్రెడిట్ సిస్టం(ఎస్‌సిఎస్)" ను చైనా నెలకొల్పింది. 700 మిలియన్ల ఫేషియల్ రికగ్నిషన్‌ను గుర్తించే శక్తివంతమైన కెమెరాలు దేశ ప్రజలతో పాటు, ఇతర దేశాల పర్యాటకులను పర్యవేక్షించి నియంత్రిస్తున్నాయి. చైనా తన ప్రజల్లో సామాజిక సామరస్యాన్ని నెలకొల్పుతున్నది. నేరాల రేటు గణనీయంగా పడిపోయింది. గత రెండు దశాబ్దాలుగా ప్రపంచంలో సురక్షితమైన దేశంగా గత రెండు దశాబ్దాల్లో చైనా మొదటి శ్రేణిలో నిలుస్తున్నది. 1990లో చైనా 170 పట్టణాలను కలిగి ఉండేది. నేడు అవి 700లకు పెరిగాయి. 17 మెగా సిటీలున్నాయి. షేన్జెన్ అనే ఒక చిన్న చేపలు పట్టే పట్టణం నేడు ప్రపంచానికి సిలికాన్ వాలీగా మారింది. డెంగ్ సియాఓ పింగ్ 'ఓపెనింగ్ అప్' చేసిన నాలుగు దశాబ్దాలలోనే చైనాలో ప్రపంచ మానవాళిని సమ్మోహన పరిచేలా, కండ్లు మిరుమిట్లు గొలిపేలా, అద్భుతమైన అభివృద్ధి జరిగింది. వీటన్నింటికీ ఒక్కటే సమాధానం. చైనాను అన్ని రంగాలలో ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాలనే దృఢమైన సంకల్పం గల విప్లవాత్మక నాయకత్వానికి ఆ కీర్తి దక్కుతుంది. డెంగ్ సియాఓ పింగ్ "ఓపెనింగ్ అప్"తో, అమెరికా, పశ్చిమ, వివిధ దేశాల పెట్టుబడి దారులు చౌకైన శ్రమను కొల్లగొట్టడంకై తమ పరిశ్రమలన్నీ చైనాకు తరలించాయి. షరతు ప్రకారం కీలక సాంకేతికతలన్నీ చైనా గుప్పిట్లోకి వచ్చాయి. చైనా ప్రపంచ ఫ్యాక్టరీగా మారింది. ప్రపంచ ప్రజలు వినియోగించే 30శాతం పైగా వస్తువులు చైనా దేశానివే అంటే అతిశయోక్తి కాదు. చైనా విద్యుత్ వినియోగం చూస్తే కండ్లు తిరిగిపోతాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్, ఇండియా, రష్యా, జపాన్ అన్నీ కలిసి ఎంత వినియోగిస్తాయో అంతకంటే ఎక్కువ కరెంటును చైనా వినియోగిస్తుంది. చైనా హైడ్రో పవర్ దాని పరిశ్రమకు వెన్నెముకగా ఉంది. 436 గిగా వాట్ కెపాసిటీ ప్రపంచంలోనే అతి పెద్దదిగా ఉంది. త్రీ గార్జెస్ డ్యామ్ ఒకటే 22,500 మె.వా. కాలుష్య రహిత విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద, తన రికార్డును తానే తిరగరాస్తున్న చైనా త్రీ గార్జెస్ కంటే రెండింతల పెద్ద "మెడోగ్ హైడ్రో పవర్ స్టేషన్" (60 వేల మె.వా.)నిర్మాణం ప్రారంభించింది. ప్రకృతి హితమైన "నూతన ఉత్పత్తి శక్తులను నిర్మించడమే చైనా ఏకైక లక్ష్యంగా ఉంది". బొగ్గు విద్యుత్ వినియోగం ఇప్పటికీ గణనీయమైన 58శాతం అయినప్పటికీ, వేగంగా బొగ్గు ఆధారిత విద్యుత్తును తగ్గిస్తున్నది. న్యూక్లియర్ ఫ్యూజన్(కేంద్రక సంలీనం)తో సూర్యుడిలోని స్వచ్ఛమైన విద్యుత్తు ఉత్పత్తి ప్రక్రియను ఒక ఫ్యాక్టరీ రూపంలో చైనాలో నిర్మిస్తోంది. అది పూర్తయితే ప్రకృతికి హానిలేని అనంతమైన విద్యుత్తు అందుబాటులోకి వస్తుంది. ఇలా చైనా నూతన ఉత్పత్తి శక్తులను భారీ ఎత్తున అభివృద్ధి చేస్తోంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తు అవసరాలకు సరిపడా విద్యుత్తును ఉత్పత్తి చేయడం చైనా లక్ష్యంగా పెట్టుకుంది. 2025కు 200 టెర్రావాట్ హవర్, 2030 కల్లా 600 టెర్రవాట్ విద్యుత్తును ఉత్పత్తి చేయాలని చైనా లక్ష్యం. ఒక్క 2024 లోనే చైనా 429 గిగా వాట్ విద్యుత్తును కొత్తగా చైనా ఉత్పత్తి చేసింది. కానీ ఇదే సమయంలో అమెరికా 51 గిగా వాట్ విద్యుత్తును మాత్రమే ఉత్పత్తి చేసింది. ఆర్టిఫిషియల్ఇంటలిజెన్స్(ఎఐ)డేటా సెంటర్లు, సూపర్ కంప్యూటర్లకు నిరంతర విద్యుత్తు భారీ ఎత్తున అవసరం. ఏఐ రేసులో అమెరికా కంటే అన్ని దేశాల కంటే ముందున్న చైనా, గెలుపు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నది. 2024లో చైనా 9,852 టిడబ్ల్యూహెచ్ విద్యుత్తును వినియోగించింది. అంటే.. ఆసియా ఖండంలోని మొత్తం దేశాల విద్యుత్ డిమాండ్‌లో సగానికి పైగా ఒక్క చైనానే వినియోగించింది. 2025 చివరి నాటికి 10,498 టిడబ్ల్యూహెచ్‌కి చేరుకుంటుంది.

సాంకేతిక రంగంలో అత్యున్నత స్థాయి ఇన్నోవేషన్ డెవలప్‌మెంట్ ప్రాతిపదికగా 2024లో చైనా ప్రభుత్వం పరిశోధనలకు 570 బిలియన్ డాలర్లు కేటాయించింది. సాఫ్ట్‌వేర్ నుండి హార్డ్‌వేర్‌తో రోబోట్ల ద్వారా అన్ని రంగాలలో మార్కెట్‌కు అనుగుణమైన బిజినెస్ మోడల్ తయారీ కొరకు కొత్త భాగస్వాములు, పెట్టుబడిదారులతో కూడిన ఉత్పత్తి కార్యకలాపాలను చైనా ప్రారంభించింది. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో రెండువందల కంపెనీలు పనిచేస్తున్నాయి. ప్రపంచంలోనే పేరెన్నికగన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీలు చైనాలో ఐదు వేలు ఉన్నాయని ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. చైనా అభివృద్ధి నమూనా అనేది ఇతర దేశాలకు గుడ్డిగా ఎగుమతి చేసే సార్వత్రిక నమూనా కాదని సిపిసి నాయకత్వం కుండబద్దలు కొట్టినట్టు చెపున్నది. ప్రతి దేశం తన దేశీయ (శీతోష్ణస్థితి, భౌగోళిక, సాంస్కృతిక, జీవవైవిధ్య, వాతావరణ, చరిత్ర) అనేక పరిస్థితు లకు అనువైన వైవిధ్యపూరితమైన విధంగా నిర్ణయించుకోవాలని, గుడ్డిగా అనుసరించవద్దని సిపిసి పేర్కొంటున్నది. చైనా ప్రతియేటా ఏడు మిలియన్ల కాలేజీ గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేస్తుంది. చైనాలో ఎస్‌టిఈఎం (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీ రింగ్, మ్యాథ్స్) విద్యార్థులు ప్రతియేటా ఐదు మిలియన్ల మంది బయటికి వస్తున్నారు. అమెరికాలో కేవలం ఎనిమిది లక్షల మంది ఎస్‌టిఈఎం విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసుకుంటున్నారు. ఒక మిలియన్ విద్యార్థులు చైనా కమ్యూనిస్టు పార్టీలో చేరుతున్నారు. పార్టీ సభ్యుల ఎన్నిక ప్రక్రియ అత్యంత పోటీతో కూడుకుని ఉంటుంది. మార్క్సిజం పట్ల సైద్ధాంతిక నిబద్ధత, అత్యంత ప్రతిభ, కష్టపడి పని చేసే విలువలతో కూడిన మచ్చలేని వారిని సిపిసి ఎన్నుకుంటుంది. చైనా వ్యవసాయ పరిశ్రమలో ప్రపంచ ప్రమాణాలతో కూడిన ఆధునీకరణ (మోడ్రనైజేషన్) 2012లో 57 శాతం అయితే, 2021లో 72 శాతానికి చేరింది. ఎరువులు, పురుగుమందులు చల్లడం, ట్రాక్టర్లు దున్నడం, నాట్లు వేయడం మనుషులు లేకుండా స్వయం చాలిత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) అత్యాధునిక సాంకేతిక యంత్రాలతో జరుగుతున్నది. శిలాజ ఇంధనాలు లేని, స్వచ్ఛమైన బ్యాటరీ విద్యుత్తుతో నడిచే స్వయం చాలిత యంత్రాల ఉత్పత్తి మమ్మరంగా జరుగుతుంది. డ్రైవర్ లేకుండా వరి నాటు పెట్టే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యంత్రం రోజుకు 17 ఎకరాలకు పైగా ఖచ్చితమైన కొలతతో నాటు వేస్తుంది. డ్రైవర్ లేకుండా "బైడు సాటిలైట్"తో నడిచే ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు పూర్తి ఆటోమేటెడ్ (స్వయం చాలితమైన)వి సాధారణ ట్రాక్టర్ల కంటే 50శాతం అధిక సామర్థ్యం కలవి. నిపుణులైన మనుషుల కంటే కూడా దీని వ్యవసాయ పని నిర్వహణ కచ్చితత్వంతో కూడుకొని ఉంటుంది. చైనాలో నేడు ధాన్యం తలసరి ఉత్పత్తి అంతర్జాతీయ స్థాయిని దాటింది. ✍

# 'రప్పా రప్పా నరుకుతాం' అంటే.. రఫ్ఫాడిస్తాం

- మొదటి పేజి తరువాయి

వైసీపీ అధినేత జగన్ పుట్టినరోజు వేళ కార్యకర్తలు జగన్ ఫ్లెక్సీ వద్ద మేకను బలివ్వడంపై ఆమె మండిపడ్డారు.నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సాధారణంగా పుట్టినరోజు అంటే అన్నదానం చేయడం, రోగులకు పళ్ళు, రొట్టెలు పంచడం, రక్తదానం చేయడం లేదా గుడిలో పూజలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు చేస్తారు. కానీ వైసీపీ నాయకులు దీనికి భిన్నంగా రౌడీయిజానికి బలాన్ని ఇచ్చేలా ప్రవర్తిస్తున్నారు. కేక్ కట్ చేయడానికి చిన్న ప్లాస్టిక్ కత్తి వాడటం మన సంప్రదాయం. కానీ వైసీపీ శ్రేణులు కొడవళ్ళు, వేటకొడవళ్ళు, పెద్ద పెద్ద కత్తులతో కేక్ కట్ చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. "రప్పా రప్పామని నరుకుతాం.. 2029లో ఇదే రిపీట్ అవుతుంది" అంటూ నినాదాలు చేయడం వారి నేరపూరిత ఆలోచనలకు అద్దం పడుతోందని అన్నారు. వేడుకల పేరుతో ఇష్టానుసారంగా టపాసులు కాల్చుతుంటే, ఇబ్బంది కలిగి పక్కకు వెళ్లమని కోరిన ఒక గర్భిణీ స్త్రీని కడుపుపై కాలితో తన్నడం వారి ఉన్మాదానికి పరాకాష్ఠ అని దుయ్యబట్టారు.

కళ్యాణదుర్గం, ఉరవకొండ, సింగనమల, రాప్తాడు, కుప్పం వంటి 10కి పైగా నియోజకవర్గాల్లో ఒకే రోజు, ఒకే తరహాలో జంతు బలులు, రక్తాభిషేకాలు జరిగాయంటే.. ఇది జగన్ ఆదేశాల మేరకు జరిగిన వ్యవస్థీకృత నేరమేనని స్పష్టమవుతోందని ఆరోపించారు. మాజీ మంత్రులు పక్కనే ఉండి ప్రోత్సహిస్తుంటే, కార్యకర్తలు మేకల తలలు నరికి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ నేతలు రోజురోజుకు మరింత దిగజారుతున్నారని విమర్శించారు. టీనేజ్ పిల్లలను రెచ్చగొట్టి, సైకోలు, ఉన్మాదుల్లా మార్చే ప్రయత్నం జరుగుతోందని, ఇది చాలా ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. కనీసం పిల్లల తల్లిదండ్రులైనా తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు.

వైసీపీ శ్రేణులు ఎలాంటి తప్పులు చేసినా ఆ పార్టీ నాయకుడు జగన్ నోరు తెరిచి వాటిని ఖండించడం లేదని అనిత తీవ్రంగా తప్పుబట్టారు. ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వ్యక్తి మీ పిల్లలను రక్షిస్తాడా? అని ప్రశ్నించారు. తమ పార్టీ నేతల తప్పులను తప్పుగా చెప్పే నైతిక ధైర్యం జగన్‌కు లేదా? అని నిలదీశారు. రాష్ట్ర శాంతి భద్రతలకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు.

"ఇక్కడ అధికారంలో ఉన్నది చంద్రబాబు గారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. రోడ్ల మీద కత్తులు, కొడవళ్లు పట్టుకుని

"రప్పా రప్పా నరుకుతాం" అని తిరిగే ఉన్మాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. ఫ్లెక్సీలపై రక్తాభిషేకాలు చేసిన ప్రతి ఒక్కరి జాతకం మా దగ్గర ఉంది. గతంలోలాగా ముసుగులేసి దాచడం కాదు.. ప్రతి నేరస్థుడిని రోడ్డు మీద నిలబెట్టి ప్రజలకు చూపిస్తాం. రౌడీయిజం చేస్తామంటే మా డిపార్ట్మెంట్ సిద్ధంగా ఉంది. ఇప్పటికే రౌడీ షీటర్లను రోడ్ల మీద నడిపిస్తున్నాం. పరిస్థితి విషమిస్తే, అరాచక శక్తులను రాష్ట్ర బహిష్కరణ చేయడానికి కూడా వెనుకాడం. ముఖ్యమంత్రి గారి ఆదేశాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. మీ బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని మేము 'స్కిల్ డెవలప్మెంట్' సెంటర్లు పెడుతుంటే, జగన్ వారి చేతికి కత్తులు ఇస్తున్నారు. రప్పా రప్పా అని గీత దాటితే కటకటాలు తప్పవు" అని హెచ్చరించారు.

# జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా?

ఏపీ, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రులు జగన్, కేసీఆర్‌పై తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శలు గుప్పించారు. గతంలో కేసీఆర్ జగన్ ఇంటికి వచ్చి చేపలు తిన్నారని, జగన్ హైదరాబాద్‌లో కేసీఆర్ ఇంటికి వచ్చి కోడికూర తిన్నారని అన్నారు. అయితే, సీఎం రేవంత్ రెడ్డి ఇలా దిగజారి వ్యవహరించరని చెప్పారు. ఇరు రాష్ట్రాల సమస్యలపై గతంలో జగన్, కేసీఆర్ ఎప్పుడైనా చర్చలు జరిపారా? అని ప్రశ్నించారు. వారిని మీడియా ప్రతినిధులు ఎందుకు ప్రశ్నించడం లేదని అడిగారు. రెండు రాష్ట్రాలు బాగుండాలనేదే తన ఆకాంక్ష అని చెప్పారు. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను ఉన్నతస్థాయిలో చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నీటి ప్రాజెక్టులు, కేటాయింపుల వంటి అంశాలపై సీఎంలు ప్రత్యక్షంగా కూర్చుని చర్చించాలన్నారు."విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు. ప్రజల భాగస్వామ్యంతో ఉక్కు కర్మాగారం ఏర్పాటు అయ్యింది. 1970లో ఇందిరాగాంధీ పార్లమెంటులో ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. రూ.14,000 కోట్లు వ్యయం చేసి స్థాపించిన ఫ్యాక్టరీ వల్ల విశాఖపట్నం అభివృద్ధి చెందింది. వేలు, లక్షల కుటుంబాలు ఉక్కుపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఆనాటి ఉద్యమం కారణంగా ఎంతోమంది నాయకులుగా ఎదిగారు. వెంకయ్య నాయుడు కూడా ఉద్యమం ద్వారా జాతీయ స్థాయి నేతగా అవతరించారు" అని జగ్గారెడ్డి చెప్పారు."యూపీఏ ప్రభుత్వంలో నష్టాలను భర్తీ చేస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుతూ వచ్చారు. ఇప్పుడు మోదీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత, ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నట్లు కనిపిస్తుంది. రెండు లక్షల కోట్ల విలువ చేసే విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ కు కట్టపెట్టేలా కుట్రలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు జగన్ ఎందుకు మాట్లాడటం లేదు?" అని ప్రశ్నించారు.

# ఇక్కడికి వచ్చిన ప్రతిసారి నాకు ఆనందంగా ఉంటుంది

- మొదటి పేజి తరువాయి

ఆనందంగా ఉంటుంది. ఒకప్పుడు ఇదే ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం ఉండేది. ఎంతో మంది రాజకీయ నాయకులకు ఇక్కడ శిక్షణ ఇచ్చాం. ఇప్పుడు అదే స్థలంలో వివిధ కారణాల వల్ల అనాథలుగా మారిన పిల్లలకు విద్యను అందిస్తుండటం సంతృప్తినిస్తోంది. సమాజంలో ఎవరూ అనాథలు కాకూడదనే ఉద్దేశంతో, వారికి పెద్ద దిక్కుగా నిలవాలనే లక్ష్యంతో అప్పుడు నాటిన చిన్న మొక్క ఇప్పుడు మహావృక్షంగా ఎదిగింది" అని ఆయన పేర్కొన్నారు.ఎన్టీఆర్ విద్యా సంస్థలను ఉన్నత ప్రమాణాలతో, సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఘనత పూర్తిగా నారా భువనేశ్వరికే చెందుతుందని చంద్రబాబు ప్రశంసించారు. ఆమె పర్యవేక్షణ వల్లే సంస్థలు ఇంతగా అభివృద్ధి చెందాయని కొనియాడారు. ఈ సంస్థల నుంచి చదువుకున్న నలుగురు విద్యార్థులు గ్రూప్-1 పోస్టులకు ఎంపికయ్యారని, 29 మంది ప్రతిష్టాత్మక ఐఐటీ, ఎన్ఐటీల్లో సీట్లు సాధించారని తెలపడం గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతం వివిధ కేంద్రాల్లో 1,641 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, చిన్న పాఠశాలగా మొదలైన ప్రస్థానం నేడు ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల స్థాయికి విస్తరించిందని వివరించారు.గతంలో తన చొరవ వల్లే హైదరాబాద్ ఉన్నత విద్యకు, ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని చంద్రబాబు అన్నారు. హెరిటేజ్ సంస్థను స్థాపించినప్పుడు దాని బాధ్యతలు చేపట్టేందుకు భువనేశ్వరి మొదట అంగీకరించలేదని, కానీ ఆ తర్వాత ఎంతో సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేశారు.

"గతంలో హైటెక్ సిటీ నిర్మించి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాం. అదే స్ఫూర్తితో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను నెక్స్ట్ జెనరేషన్ టెక్నాలజీలకు చిరునామాగా మార్చబోతున్నాం. డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్ల తయారీ, డ్రోన్, స్పేస్ టెక్నాలజీలకు ఏపీని హబ్‌గా తీర్చిదిద్దుతాం" అని తన భవిష్యత్ ప్రణాళికను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు సెకన్లలో 700 కి.మీ. వేగం...

- మొదటి పేజి తరువాయి

800 కిలోమీటర్ల వేగాన్ని నమోదు చేసి చరిత్ర సృష్టించింది. ఈ విజయాలతో హై-స్పీడ్ రవాణా రంగంలో చైనా తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది.చైనా నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ (చీఖ఑) పరిశోధకులు ఈ అద్భుత విజయాన్ని సాధించారు. సుమారు ఒక టన్ను బరువున్న సూపర్ కండక్టింగ్ ఎలక్ట్రిక్ మాగ్లెవ్ టెస్ట్ వాహనాన్ని 400 మీటర్ల పొడవైన ట్రాక్‌పై పరీక్షించారు. ఈ ప్రయోగంలో వాహనం కేవలం రెండు సెకన్లలోనే గంటకు 700 కిలోమీటర్ల వేగాన్ని అందుకొని, అంతే సురక్షితంగా ఆగింది. అతివేగవంతమైన ఎలక్ట్రోమాగ్నెటిక్ ప్రొపల్షన్, సస్పెన్షన్ గైడెన్స్, హై-ఫీల్డ్ సూపర్ కండక్టింగ్ మాగ్నెట్స్ వంటి కీలక సాంకేతిక సవాళ్లను అధిగమించినట్లు చైనా అధికారిక మీడియా సంస్థ సీసీటీవీ తన కథనంలో పేర్కొంది.ఇదిలా ఉండగా, వుహాన్‌లోని ఈస్ట్ లేక్ లేబొరేటరీ కూడా మరో ప్రపంచ రికార్డును ప్రకటించింది. గత నవంబర్ 24న నిర్వహించిన ఈ పరీక్ష వివరాలను తాజాగా వెల్లడించింది. ఈ ప్రయోగంలో 1,110 కిలోల బరువున్న హై-స్పీడ్ రైల్ మోడల్‌ను 5.3 సెకన్లలో గంటకు 800 కిలోమీటర్ల వేగానికి చేర్చినట్లు తెలిపింది. భవిష్యత్ హై-స్పీడ్ రవాణా వ్యవస్థలకు భద్రతా ప్రమాణాలను నిర్ధారించడంలో ఈ ప్రయోగం పునాదిగా నిలుస్తుందని ల్యాబ్ ఒక ప్రకటనలో తెలిపింది.

### జపాన్ రికార్డు బద్దలు

చైనా ఈ కొత్త రికార్డులతో.... 2015లో జపాన్ నెలకొల్పిన రికార్డును అధిగమించినట్లయింది. అప్పట్లో జపాన్‌కు చెందిన ఎల్0 సిరీస్ మాగ్లెవ్ రైలు సిబ్బందితో కలిసి గంటకు 603 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించి ప్రపంచ రికార్డు సృష్టించింది. తాజా ప్రయోగాలు సిబ్బంది లేకుండా జరిపినప్పటికీ, వేగం విషయంలో జపాన్‌ను చైనా అధిగమించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ (జూూ×జ) తమ 'టి-ఫ్లైట్' ట్రైన్‌ను వాక్యూమ్ ట్యూబ్‌లో గంటకు 623 కిలోమీటర్ల వేగంతో పరీక్షించడం గమనార్హం.

### భవిష్యత్ లక్ష్యాలు

ఈ ప్రయోగాలు కేవలం రైళ్ల వేగానికి మాత్రమే పరిమితం కాదని నిపుణులు భావిస్తున్నారు. వాక్యూమ్-పైప్‌లైన్ రవాణా (హైపర్‌లూప్) వ్యవస్థల అభివృద్ధికి, అలాగే ఏరోస్పేస్ రంగంలో ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఈ టెక్నాలజీని ఉపయోగించే అవకాశాలను చైనా అన్వేషిస్తోంది. జూూ×జ చేపట్టిన టి-ఫ్లైట్ ప్రాజెక్టులో భాగంగా ప్రస్తుతం ఉన్న 2 కిలోమీటర్ల ట్రాక్‌ను 60 కిలోమీటర్లకు పెంచి, గంటకు 1,000 కిలోమీటర్ల వేగాన్ని అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

అయితే, ఈ రికార్డులకు సంబంధించిన ప్రకటనలు చైనా ప్రభుత్వ అనుబంధ మీడియా సంస్థల ద్వారా వెలువడ్డాయని, స్వతంత్ర సంస్థల నుంచి ఇంకా ధృవీకరణ రావాల్సి ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

# రాజధాని రైతు హఠాన్మరణం... రైతు కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ఫోన్

రాజధాని ప్రాంతంలో జరిగిన ఓ విషాద ఘటనలో మరణించిన రైతు దొండపాటి రామారావు కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వివరాల్లోకి వెళితే, తుళ్లూరు మండలం మందడంలో ఎన్-8 రహదారి అంశంపై శుక్రవారం మంత్రి పొంగూరు నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ రైతులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న దొండపాటి రామారావు అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలిపోయారు. వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసినప్పటికీ, మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయారు.ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, శనివారం రామారావు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా నిలుస్తుందని వారికి భరోసా ఇచ్చారు. రామారావు కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని, వారికి అండగా ఉండాలని మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌ను ఆయన ఆదేశించారు. రైతు సమావేశంలో ఈ దురదృష్టకర ఘటన జరగడం పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు.

# జగన్ ఫ్లెక్సీకి మళ్లీ జంతుబలి..

- మొదటి పేజి తరువాయి

తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడం మరింత వివాదాస్పదమైంది. ఈ వీడియోలు వైరల్ కావడంతో గ్రామంలో భయాందోళనలు నెలకొన్నాయి.

విషయం తీవ్రతరమవడంతో ఈ ఉదయం తూర్పుగోదావరి పోలీసులు చోడవరం గ్రామానికి చేరుకున్నారు. ఘటనకు సంబంధించి ఏడుగురు వైసీపీ నేతలను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. వీడియోలు చిత్రీకరించిన వారు ఎవరు? వెనుక ఎలాంటి ఉద్దేశాలు ఉన్నాయి? అన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. యువత ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని, రాజకీయాల పేరుతో తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మరోవైపు, వీరిపై జంతు హింస చట్టం కింద కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. ఇటీవల జగన్ పుట్టినరోజు సందర్భంగా కూడా పలు చోట్ల జగన్ ఫ్లెక్సీల ముందు వైసీపీ శ్రేణులు జంతు బలులు ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించి అనేక చోట్ల వైసీపీ కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి.

# ఆ పథకం రద్దు చేసి పేదల కడుపు కొట్టారు

- మొదటి పేజి తరువాయి

దీనిపై దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత శశిథరూర్ సహా పలువురు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ)ను రద్దు చేసి పేదల కడుపు కొట్టారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి పేదల కంటే కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను ఆయన వ్యవసాయ చట్టాలతో పోల్చారు. నాడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లుగా, ఉపాధి హామీ చట్టం రద్దుకు వ్యతిరేకంగా కూడా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కులకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడానికి నాటి యూపీఏ ప్రభుత్వం ముందుచూపుతో గ్రామీణ ఉపాధి పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# 2.10 కోట్లతో ప్రసూతి నిరీక్షణ కేంద్రం

–శంకుస్థాపన చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, పెన్ పవర్ (డిసెంబర్ 27) :** నర్సీపట్నం నియోజకవర్గాన్ని మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. శనివారం నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రూ.2.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రసూతి నిరీక్షణ కేంద్రం నిర్మాణానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఈడీ కె.వి.ఎల్.పి రాజులతో కలిసి స్పీకర్ శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 35 లక్షల విలువైన అత్యాధునిక టిఫా స్కానింగ్ మిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ మాట్లాడుతూ 1985లో ఎన్టీఆర్ హయాంలో ప్రారంభమైన ఈ ఆసుపత్రి నేడు వందలాది మందికి సేవలందిస్తోందని గుర్తుచేశారు. నర్సీపట్నం ఆసుపత్రిపై నమ్మకంతో తుని, పాడేరు వంటి సుదూర ప్రాంతాల నుండి కూడా గర్భిణీలు ప్రసవాల కోసం ఇక్కడికే వస్తున్నారని తెలిపారు. అయితే, చివరి నిమిషంలో ఆసుపత్రికి రావడం వల్ల తలెత్తుతున్న అనర్థాలను నివారించేందుకు ఈ ప్రసూతి నిరీక్షణ కేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. గర్భిణీలు డెలివరీ డేట్‌కు రెండు రోజుల ముందే ఆసుపత్రికి వచ్చి, వైద్యుల పర్యవేక్షణలో ఉండేలా ఈ భవనాన్ని డిజైన్ చేశాం. గర్భిణీతో పాటు ఒక సహాయకురాలికి కూడా ఇక్కడే ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో, డెక్కన్ ఫైన్ కెమికల్స్ సంస్థ వారు సీఎస్ఆర్ నిధుల కింద రూ. 2.10 కోట్లు మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. ఎన్టీపీసీ సహకారంతో పి.హెచ్.సిల అభివృద్ధి:

నర్సీపట్నంలోని 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి ఎన్టీపీసీ సంస్థ రూ. 72.5 లక్షలు మంజూరు చేసిందని, తద్వారా ఆయా ఆసుపత్రుల్లో మౌలిక వసతులు మెరుగుపడతాయని స్పీకర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం కేవలం 7 టిఫా స్కానింగ్ మిషన్లను మంజూరు చేయగా, అందులో ఒకటి నర్సీపట్నం ఆసుపత్రికి రావడం గర్వకారణమని అయ్యన్నపాత్రుడు అన్నారు. గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని, లోపాలను ముందుగానే గుర్తించడానికి ఈ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సహకరిస్తున్న కలెక్టర్ విజయ కృష్ణన్, దాతలైన డెక్కన్ కెమికల్స్ రాజు, ఎన్టీపీసీ యాజమాన్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, డెక్కన్ ఫైన్ కెమికల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె వి ఎల్ పి రాజు, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, జడ్పిటిసి సుకల రమణమ్మ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి, డాక్టర్ కృష్ణారావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంతి, ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుధాశాద, ఆసుపత్రి సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణల క్రమబద్ధీకరణపై వేగం పెంచాలి

**జనవరి నాటికి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేయాలి**

**రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాలు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబరు 27 :** ప్రజల భూసంబంధిత సమస్యలకు త్వరితగతి న పరిష్కారం చూపడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య మని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. ఆక్రమణల క్రమబద్ధీకరణ ప్రక్రి యను వేగవంతం చేసి, జనవరి నెలాఖరునాటి కి అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికా రులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మీ టింగ్ హాలులో నిర్వహించిన విశాఖపట్నం, భీమిలి రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్‌తో కలిసి పలు అంశాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, గాజువాక ప్రాంతానికి వర్తించే జీఓ నెం.45, యూఎల్సీ పరి ధిలోని జీఓ నెం.27, కన్వేయన్స్ డీడ్లకు సంబం ధించిన జీఓ నెం.296తో పాటు సాధారణ ఆక్ర మణల క్రమబద్ధీకరణకు సంబంధించి జారీ చేసి న జీఓలపై క్షేత్రస్థాయి అధికారులకు, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తహశీల్దార్లకు సూచించారు. జీఓఎంఎస్ నెం.30 ప్రకారం అమలవుతున్న ఆక్రమణల క్రమబద్ధీకరణ 2025 పథకం కింద జిల్లాలో దాఖలైన దర ఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి, అర్హులైన వారికి తక్షణమే పరిష్కారం అందించాలని ఆదేశించారు. భూ క్రమబద్ధీకరణ, రీ–సర్వే, హౌసిం గ్, యూఎల్సీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి జనవరి నెలాఖరునాటికి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మెట్రో రైల్ భూసేకరణ, మాస్టర్‌ప్లాన్ రోడ్ల అభివృ ద్ధి, భూసర్వేలు, ల్యాండ్ పూలింగ్, వీఎంఆర్డీఏ లేఅవుట్ల పురోగతిపై సమీక్షించిన కలెక్టర్, మెట్రో రైల్ ప్రాజెక్టు భూసేకరణలో ఎలాంటి జాప్యం ఉం డరాదని అన్నారు. మెట్రో మార్గాల వెంట అక్రమ దుకాణాలు, వెండింగ్ కార్యకలాపాలకు అనుమ తి ఇవ్వబోమని స్పష్టం చేశారు. మాస్టర్‌ప్లాన్ రోడ్ల అభివృద్ధి పనుల్లో విద్యుత్ లైన్లు, అండ ర్‌గ్రౌండ్ వాటర్ పైప్‌లైన్ల ఏర్పాటులో శాఖల మ ధ్య సమన్వయం పాటిస్తూ పనులు చేపట్టాలని సూచించారు. ఆదాయ, కుల ధృవీకరణ పత్రా లు, మ్యుటేషన్ వంటి సేవలను నిర్ణీత గడువు లోనే అందించాలని, కాలపాలన తప్పనిసరిగా పాటించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్‌తో పాటు విశాఖపట్నం, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, సర్వే శాఖ డిప్యూటీ డైరెక్టర్, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు, టీడీలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోతల రూపా రాణిని పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు

**విశాఖపట్నం, పెన్ పవర్, డిసెంబరు 27 :** పోతల సతీష్ భార్య పోతల రూపా రాణి స్ట్రోక్‌కు గురై విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్)లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణతో కలిసి కేజీహెచ్ భవాని వార్డులోని ఏఎంసీ2లో ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణబాబు రూపా రాణి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆమెకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అత్యుత్తమ వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందేలా చూసుకోవాలని, నిరంతరం ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు.

అనంతరం పోతల సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం మరియు పార్టీ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. రూపా రాణి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ బంధువులు పాల్గొన్నారు. రూపా రాణి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలు 10వ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి.

- 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్రమైన ప్రణాళికలను రూపొందించాలి
- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**పాడేరు, పెన్ పవర్,డిసెంబర్ 27:** ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన సంక్షేమ , గురుకుల పాఠశాలల నందు విద్యార్థులు వచ్చే ఏడాది జరుగుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టర్ వారి చాంబర్ నుండి జిల్లా విద్యాశాఖ అధికారులతో వర్చువల్ గా వీడియోకాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ఈ 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల ఏ విధంగా అమలుపరుస్తున్నాయో తెలుసుకొనుటకు ఐటీడీఏ పాడేరు నందు అమర్చిన మానిటరింగ్ సిస్టం ద్వారా ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యార్థులు చదువులో మెరుగ్గా రాణించుటకు పోటీ పరీక్షలను నిరంతరం నిర్వహించాలన్నారు.

చదువులో వెనుకబడిన, పోటీ పరీక్షలకు హాజరు కాని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 6 నుండి 2026 మార్చి తలపెట్టిన యాక్షన్ ప్లాన్ అమలు చేయుటలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు ముఖ్యపాత్ర వహించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె కృష్ణారావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పీబికె పరిమళ, మండల విద్యాశాఖ అధికారులు అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పశ్చిమ కార్యాలయంలో మంత్రికి ఘన స్వాగతం

కీర్తిశేషులు పెతకంశెట్టి అప్పలనరసింహం విగ్రహానికి నివాళులు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 27 :** గోపాలపట్నంలో ఉన్న విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లేబర్, ఫ్యాక్టరీలు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్ శాఖల మంత్రి వసంశెట్టి సుభాష్ కి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు మంత్రిని ఆత్మీయంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం మంత్రి వసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే గణబాబు తండ్రి, కీర్తిశేషులు, మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పలనరసింహం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజా ప్రతినిధిగా, పార్లమెంటు సభ్యుడిగా ఆయన అందించిన విశేష సేవలను మంత్రి ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన జీవితాంతం అంకితభావంతో పనిచేశారని ప్రశంసించారు.

కీర్తిశేషులు అప్పలనరసింహం రాజకీయాల్లో విలువలు, నిబద్ధత, ప్రజాసేవను ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగిన నాయకుడని పలువురు నేతలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన చూపిన మార్గాన్ని నేటి తరం నాయకులు అనుసరించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయిల నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం ఆత్మీయ వాతావరణంలో, గౌరవప్రదంగా సాగింది.

# వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన సింహగిరి

## రంగురంగుల విద్యుత్ కాంతుల్లో శ్రీ స్వామివారి ఆలయం

**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 27 :** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానం, వైకుంఠ ఏకాదశి మహాపర్వదినాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. ఈ నెల 30వ తేదీన జరగనున్న అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి సందర్భంగా, సింహగిరి అంతటా భక్తిశ్రద్ధలు వెల్లివిరుస్తున్నాయి.

వైకుంఠ ఏకాదశి వేడుకల కోసం ఆలయ యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేకంగా సన్నాహాలు కొనసాగుతున్నాయి. ఆలయ రాజగోపురం, ప్రాకారాలు, గాలిగోపురాలు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించబడి, భక్తులకు కనువిందు చేస్తున్నాయి. రాత్రివేళల్లో సింహగిరిపై వెలుగులు విరజిమ్ముతున్న ఆలయం సాక్షాత్తూ వైకుంఠాన్ని తలపిస్తూ దర్శనమిస్తోంది.

దీపాలంకరణలతో ప్రత్యేక ఆకర్షణ..

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని సింహగిరి పైన అద్భుతమైన దీపాలంకరణలు చేపట్టారు. రంగురంగుల విద్యుత్ కాంతులతో పాటు సంప్రదాయ అలంకరణలు ఆలయ ప్రాంగణానికి ప్రత్యేక వైభవాన్ని తీసుకొచ్చాయి. భక్తుల మనసులను ఆకట్టుకునే విధంగా ప్రతి మూలను శ్రద్ధగా అలంకరించారు.

పుష్పాలంకరణలో గర్భాలయం

గర్భాలయం, ఉత్తర ద్వార మార్గాలు సువాసనలు వెదజల్లే స్వదేశీ పుష్పాలతో సుందరంగా అలంకరించబడ్డాయి. పుష్పాలంకరణలతో పాటు సంప్రదాయ దీపాల వెలుగులు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉద్దీపింపజేస్తున్నాయి.

వైభవంగా ఉత్తర ద్వార దర్శనం..

డిసెంబర్ 30వ తేదీ తెల్లవారుజాము నుంచే స్వామి వారు ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ముక్కోటి ఏకాదశి నాడు ఉత్తర ద్వార దర్శనం చేయడం వల్ల మోక్షం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ అరుదైన దృశ్యాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో, ఆలయ అధికారులు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకుని, సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ క్రమబద్ధమైన దర్శనానికి చర్యలు తీసుకుంటున్నారు. క్యూ లైన్ల పొడవునా అలంకరణలతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు.



భక్తులకు ఆలయ అధికారుల విజ్ఞప్తి

ఈ పవిత్ర పర్వదినంలో భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ స్వామి వారిని దర్శించుకోవాలని, ఆలయ పవిత్రతను కాపాడాలని దేవస్థాన అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తుల సహకారంతో వైకుంఠ ఏకాదశి వేడుకలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వారు తెలిపారు

# విజన్ యూనిట్ ప్లాన్ కార్యాలయంలో ప్రజా దర్బార్

**అర్జీల స్వీకరణలో సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 27 :**దక్షిణ నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరు గా తెలుసుకునే దిశగా సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజన్ యూనిట్ ప్లాన్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. జగదాంబ థియే టర్ వెనుక ఉన్న సూర్యాబాగ్, జోన్4 పరిధి లోని విజన్ యూనిట్ ప్లాన్ కార్యాలయం మొ దటి అంతస్తులో ఈ కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ వా ర్డుల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే గారు అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి సమస్యలపై పూర్తి వివ రాలు తెలుసుకున్నారు. కొన్నింటిని అక్కడిక క్కడే పరిష్కరించగా, మిగిలిన అర్జీలను సంబం ధిత శాఖల అధికారులకు పంపించి వీలైనంత త్వరగా పరిష్కారం చూపించాలని ఆదేశించా రు.అర్జీలు పెండింగ్‌లో లేకుండా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందికి స్పష్టమై న సూచనలు చేశారు. ప్రజలకు న్యాయం చేయ డమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, వివిధ వా ర్డుల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఆసుపత్రి ఆవరణలో క్రీడామైదానం ఏర్పాటు తగదు.... జడ్పిటిసి కాపారపు అప్పలనర్స......

* సర్పంచ్ గొలగాని రాణి.......



**నాతవరం,పెన్ పవర్ (డిసెంబర్ 27)** నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో అక్రమంగా ప్రహరీ గోడ తొలగించి క్రీడా మైదానం ఏర్పాటు చేయడం తగదని జడ్పిటిసి కాపారపు అప్పలనర్స అన్నారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వం నుండి నాలుగు లక్షల రూపాయలు క్రీడ మైదానం నిమిత్తం మంజూరు కాగా గ్రామపంచాయతీ,మండల తీర్మానం,పిహెచ్సి కమిటీ తీర్మానం లేకుండా క్రీడ మైదానం ఏర్పాటు చేయడం పై ఎంక్వయిరీ చేసి వేరే దగ్గర మైదానం ఏర్పాటు చేయాలని శనివారం మండల ప్రత్యేక అధికారికి మండల వైసీపీ నాయకులు వినత పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ కాలనీ స్కూల్ వద్ద,ఎంపీడీవో కార్యాలయం పక్కన, ఎంపీయుపి స్కూల్ గ్రౌండ్, ఎంపీడీవో ఆధ్వర్యంలో ఉన్న పాత సంత స్థలం కలదని, వీటిలో ఎక్కడైనా క్రీడ మైదానం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆమె అన్నారు. గ్రామంలో క్రీడామైన ఏర్పాటు చేయడం మాకు ఆనందమేనని కాకపోతే పిహెచ్సి ఆవరణలో ఏర్పాటు చేయడం తగదని ఆమె అన్నారు.సర్పంచ్ గొల్లగాని రాణి మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణలో క్రీడా మైదానం ఏర్పాటు చేయడం గ్రామ ప్రజలకు కూడా నచ్చలేదని, ఆసుపత్రికి సంబంధించిన స్థలం కాబట్టి దానిని ఆసుపత్రికి అవసరమైన వాటికి మాత్రమే వాడుకోవాలని,ఆట స్థలం కు వాడకూడదని ఆమె అన్నారు. వేరే నాలుగు స్థలాలు ఉన్నాయి కాబట్టి వాటి దగ్గర క్రీడ మైదానం ఏర్పాటుకు పంచాయతీ తీర్మానం ద్వారా క్రీడ మైదాన ఏర్పాటుకు సహకరిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పైల సునీల్, గ్రామ ఉపసర్పంచ్ కరక అప్పలరాజు, వైసిపి సీనియర్ నాయకులు పైల పోతురాజు, వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు పోలుపర్తి రాదా,గన్నవరం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు వరహాలు బాబు,వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు శెట్టి లచ్చబాబు,విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు అప్పిరెడ్డి మహేష్, జిల్లా వైసిపి ఐటీ విభాగం ఉపాధ్యక్షులు చింతకాయల సత్యనారాయణ,గ్రామ వైసిపి రైతు సంఘం అధ్యక్షులు అంక రెడ్డి వెంకటరమణ,చిటికెల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ డైరెక్టరును మర్యాదపూర్వకంగా కలిసిన జీకే వీధి టిడిపి నేతలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 27:** ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దరాజును గూడెం కొత్త వీధి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఎపిఐఐ ఐసి డైరెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో సంకడ పంచాయతీ టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు,టిడిపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్ర, యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు, మండల టిడిపి కోశాధికారి తగ్గి శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## భక్తుల మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవాలి

* పాడేరు టిడిపి ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి



**స్టాఫ్ రిపోర్టర్,కొయ్యూరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,డిసెంబర్ 27:** భక్తుల మనోభావాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని పాడేరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. శనివారం కాకరపాడు గ్రామంలోని వినాయక గుడి వద్ద నిర్వహించిన హిందూ సమ్మేళనం, భజన పోటీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
వినాయకుడి గుడి నిర్మాణానికి తలపెట్టిన స్థల విషయంలో వైసీపీ పార్టీ నేతలు జోక్యం చేసుకోవడం మానుకోవాలని ఆమె సూచించారు. హిందువుల మనోభావాలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని స్పష్టం చేశారు. వినాయకుడి గుడి నిర్మాణానికి అభ్యంతరం ఏమిటని అక్కడికి వచ్చిన ఆర్ఐ రాజన్నదొర, వీఆర్వో సత్యనారాయణలను ఆమె ప్రశ్నించారు.కలెక్టర్ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నామని, అయితే ఇప్పటివరకు చర్చిలు, మసీదులు నిర్మించిన సందర్భాల్లో ఎవరు అనుమతి తీసుకున్న దాఖలాలు లేవని ఆమె పేర్కొన్నారు. కానీ హిందూ గుడి నిర్మాణ విషయంలో లేనిపోని ఇబ్బందులు సృష్టించడం సరికాదన్నారు.వినాయకుడి గుడి నిర్మాణం ప్రస్తుతం ఇటు టిడిపి, అటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రతిష్ఠాత్మకంగా మారిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గోవింద మాస్టారు, మండల టిడిపి అధ్యక్షుడు కాకూరు చంద్రరావు, చింతపల్లి,గూడెం కొత్త వీధి మండల టిడిపి నాయకులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ద

## మాజీ సర్పంచ్ ముల్య మరణంతో కడుతులలో విషాదం

ముల్య భౌతికదేహాన్ని నివాళులు అర్పించిన వివిధ పార్టీల నాయకులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 27.**మండలంలో గల పనసపుట్టు పంచాయతీ మాజీ సర్పంచ్ జనం ముల్య అనారోగ్యం కారణంగా శనివారం ఉదయం మృతి చెందడంతో కడుతుల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అనారోగ్యంతో ఉన్న ఆయన పాడేరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శనివారం ఆయన భౌతిక దేహాన్ని వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు. రెండు పర్యాయాలు సర్పంచ్ గా గెలిచి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ పలువురు మాట్లాడుతూ.. మాజీ సర్పంచ్ ముల్య మంచి మనసున్న వ్యక్తి అని, నిస్వార్థ సేవ, నిజాయితీ, పారదర్శకత, ప్రజల కష్ట సుఖంలో పాలు పంచుకోవడం ఆయన ప్రత్యేకత అన్నారు. నిరాడంబర జీవితం గడిపి అనేకులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పార్టీలకతీతంగా అనేక మంది రాజకీయ నాయకులతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండేవారని గుర్తు చేశారు. అరకు అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ దొన్నుదొర సహకారంతో టిడిపి నాయకులు ముల్య కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయని అందించారు. మాజీ సర్పంచ్ అంతిమయాత్రలో "జోహార్ ముల్య, అమర్ రహే ముల్య" అంటూ వివిధ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతకుముందు పాడేరు జిల్లా ఆసుపత్రి యందు మాజీ సర్పంచ్ ముల్య భౌతిక దేహాన్ని దారెలు సర్పంచ్ పాండురంగస్వామి నివాళు లర్పించారు. ముల్య భౌతిక దేహాన్ని నివాళులర్పించి, ఆయన అంతిమయాత్రలో పాల్గొన వారిలో వైసీపీ నాయకులు ఎ జగబంధు, పి పద్మారావు, టిడిపి నాయకులు శాస్త్రి బాబు, జగత్ రాయి, రామారావు, చిన్ని, సిపిఎం నాయకులు కె త్రినాధ్, గాసిరందొర, లైకోన్, ప్రొఫెసర్ బి సుభాన్, పలువురు సర్పంచులు ఎంపిటిసిలు, వివిధ పార్టీల నాయకులు, బంధువులు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం మారుమూల ప్రాంతాలను సైతం మరచిపోదు.

అడవితల్లి బాట కార్యక్రమంలో. రోడ్డు పనులు ప్రారంభించిన. సియారి దొన్ను దొర



**హుకుంపేట పెన్ పవర్ డిసెంబర్ 27** అల్లూరి సీతారాముల జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండలంలో గల.
పాలెం గ్రామం నుంచి పెద్ద చెట్టు గ్రామ రోడ్డు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన అరకు వ్యాలీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మరియు ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర మరియు కుటమి నాయకులు హుకుంపేట మండలం పాతకోట పంచాయితీ పాలెం గ్రామం నుండి పెద్ద చెట్టు గ్రామ వరకు సుమారు 2.5 కిల్లోమీటర్ వరకు సుమారు 2.50 కోట్లతో రోడ్డు పనులు ప్రారంభం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అరకువ్యాలీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర జనసేన అరకు వ్యాలీ నియోజకవర్గ ఇంచార్జ్ శెట్టి చిరంజీవి సంయుక్తంగా కలసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం దొన్నుదొర మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో నేడు గిరిజన ప్రాంతంలో అడవి తల్లి బాట అనే కార్యక్రమం ద్వారా రోడ్డు లేని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించడం. మరియు గిరిజన ప్రాంతంలో డోలిమోత లేని గ్రామలగా చేయటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కలిపించటం గిరిజన ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం కొబ్బరి కాయ కొట్టి చేతులు దులుపుకున్నారని. పలువురు అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రధాన మంత్రి మోడీ ఆశీసులతో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో గిరిజన ప్రాంతం అభివృద్ధికి ముందగుడు వేస్తుందని రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలకు రోడ్డు,మంచినీరు,విద్య, వైద్యం మరియు సంక్షేమ పథకాలు అందరికీ అందిస్తున్నా ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని గిరిజన ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో. మాజీ జి సి సి చైర్మన్ శెట్టి లక్ష్మణుడు అరకు నియోజకవర్గ మహిళా అధ్యక్షులు సూర్యకాంతం ఉపాధ్యక్షులు సాగర సత్యవతి హుకుంపేట మండల అధ్యక్షులు శతక బొంజుబాబు మాజీ మండల కొర్ర తులసీరావు సర్పంచ్ బాకూరు వెంకటరమణ అండిబ సర్పంచ్ సత్యనారాయణ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పాడి బాలన్న
మండల అధ్యక్షులు కిల్లో ఆనందరావు ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యామ్ సుందర్ ఉపాధ్యక్షులు లకే నాగేశ్వర రావు టీ ఎన్ ఎస్ ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు పట్టిబోయిన శంకర్ నాయుడు అరకు నియోజకవర్గ ఎస్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొర్ర సంతోష్ కుమార్ హుకుంపేట ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు పాలసీ అప్పారావు మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవ్ గ్రామ కమిటీ అధ్యక్షులు సాంబే బాబురావు పాతకోట గ్రామ కమిటీ అధ్యక్షులు కొర్ర నర్సింగరావు ఎస్ టీ సెల్ అరకు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ క్లస్టర్ ఇంచార్జ్ సుకారాజు కో క్లస్టర్ ఇంచార్జ్ సుమన్ క్లస్టర్ ఇంచార్జ్ కొర్ర నాగరాజు బస్కి గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు బాలరాజు హుకుంపేట తెలుగు రైతు అధ్యక్షులు మాతె అప్పలకొండ తడిగిరి గ్రామ కమిటీ అధ్యక్షులు మూర్తి తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మణ్ రావు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తమర్ల సుబ్బారావు ఏ ఎం సి డైరెక్టర్ చిట్టిబాబు పిసా డైరెక్టర్ వంతల గాసన్న రంగశీల గ్రామ కమిటి అధ్యక్షులు పాంగి దాసుబాబు గడుగుపల్లి సూపర్ సర్పంచ్ సోమెలి లక్ష్మయ్య బిజెపి మండల అధ్యక్షులు సాంబే బాలకృష్ణ పీసా చైర్మన్ తంగుల మోహన్ దాస్ యూనిట్ ఇంచార్జి రామ్మూర్తి మడగడ మాజీ సూపర్ ఎంపీటీసీ వంతల వెంకటరావు పాతకోట గ్రామ పంచాయతీ నాయకులు పెనుమల రామలింగం చిన్నయ్య, సంతరి పంచాయితీ నాయకులు చిన్నయ్య, మేరకచింత నాయకులు కొండబాబు టీ ఎన్ ఎస్ ఎఫ్ అరకు నియోజకవర్గ అధ్యక్షులు పెట్టేలి బాలుదొర ప్రధాన కార్యదర్శి కిల్లో సిద్దేశ్వర రావు
జనసేన పార్టీ సీనియర్ నాయకులు సమర్ది రఘునాథ్
జనసేన నాయకులు హుకుంపేట మండల అధ్యక్షులు బలిజ కోటేశ్వరరావు పిసా చైర్మన్ తంగుల మోహన్ దాస్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి ప్రధాని నరేష్ సురవతి, ఉపాధ్యక్షులు రాంబాబు జన్ని లింగన్న కోర్ కమిటి సభ్యులు పరదాని మనోజ్ ప్రధాన కార్యదర్శి వంతల మోహన్ ఉపాధ్యక్షులు బురిడి నాగరాజు మండల కార్యదర్శి శరభ ప్రసాద్ ఐటీ ఇంచార్జ్ నాయక్ మూర్తి సీనియర్ నాయకులు కొర్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆణిముత్యం కరుణాకుమారికి అభినందనలు తెలిపిన పసుపులేటి నాగమణి

**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, డిసెంబర్ 27:**ప్రపంచ అంధ మహిళల టీ20 క్రికెట్ వరల్డ్ కప్ విజయంలో భారత జట్టు తరఫున కీలక పాత్ర పోషించిన ఆదివాసీ క్రీడాకారిణి పాంగి కరుణాకుమారిని శుక్రవారం పాడేరులో ఆదివాసీలు ఘనంగా ఊరేగించి సన్మానించారు.ఈ సందర్భంగా గూడెం కొత్త వీధి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ, పార్టీ ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి పాడేరులో కరుణాకుమారిని కలిసి అభినందనలు తెలిపారు. గిరిజన బిడ్డగా పుట్టి, అనేక ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా అసాధారణ పట్టుదలతో క్రీడారంగంలో రాణించి ప్రపంచ వేదికపై దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావడం నిజంగా ఆదర్శప్రాయమని ఆమె అన్నారు. గిరిజన ప్రాంతం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన కరుణాకుమారి గిరిజన యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని నాగమణి పేర్కొన్నారు.



## పర్యాటకుల సౌకర్యాలపై వీఎమ్ఆర్డిఏ ప్రత్యేక దృష్టి

* పర్యాటక సీజన్ నేపథ్యంలో ఉదయం నుంచే మ్యూజియంలు తెరవాలి
* చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ ఆదేశాలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 27 :**విశాఖపట్నానికి పర్యాటకుల రాక పెరుగుతున్న నేపథ్యంలో, వీఎంఆర్డీఏ పరిధిలోని పర్యాటక ప్రాంతాల్లో ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని వీఎం ఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ అధికారుల ను ఆదేశించారు.శనివారం ఉదయం బీచ్ రోడ్డు లోని కురుసుర సబ్‌మెరైన్ మ్యూజియాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సంద ర్భంగా టికెట్ల కోసం పర్యాటకులు ఎండలో బా రులు తీరడం గమనించిన చైర్మన్, వారిని విశ్రాం తి గదిలో సేద తీరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ఆదివారం మాత్రమే ఉద యం నుంచి మ్యూజియం తెరిచి ఉంచుతున్నా మని, మిగతా రోజుల్లో మధ్యాహ్నం నుంచే సందర్శనకు అనుమతి ఇస్తున్నామని అధికారు లు వివరించారు. దీనిపై స్పందించిన చైర్మన్, పర్యాటక సీజన్ కావడంతో ప్రతిరోజూ అధిక సంఖ్యలో సందర్శకులు వస్తున్నారని పేర్కొం టూ, వీఎంఆర్డీఏ పరిధిలోని అన్ని మ్యూజియం లను ఉదయం 10 గంటల నుంచే తెరవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కురుసుర సబ్‌మెరైన్ మ్యూజియం వద్ద ఏర్పడుతున్న రద్దీ నేపథ్యంలో క్యూలైన్ల ఏర్పాటు చేయాలని, ఇం దుకోసం రోపులను వినియోగించాలని సూచిం చారు. అలాగే మరుగుదొడ్లను పరిశు భ్రంగా ఉంచాలని, బీచ్ రోడ్డులోని అన్ని మ్యూజియం ల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు.పర్యాటకులకు పార్కింగ్ సమస్య తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాల ని, అన్ని పర్యాటక ప్రాంతాల్లో రక్షిత తాగునీటిని అందుబాటులో ఉంచాలని కూడా చైర్మన్ సూచించారు.
ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ కార్యదర్శి ముర శీకృష్ణతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడాది తర్వాత పెదవలసలో 'బిఎస్ఎన్ఎల్' సిగ్నల్ పునరుద్ధరణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, డిసెంబర్ 27:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస లో గల బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నుండి గత ఏడాది కాలంగా నిలిచిన సిగ్నల్ శనివారం పునరుద్ధరించబడటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.పదేళ్ల క్రితం గ్రామంలో టవర్ నిర్మించినప్పటికీ, గత ఏడాదిగా సిగ్నల్ అందని పరిస్థితిలో ఆధార్ లింకింగ్, ఓటీపీ లభ్యం వంటి అవసరమైన సేవలు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ "ఇప్పుడు సమాచార వ్యవస్థ మెరుగుపడటంతో మా పనులు సులభం అవుతున్నాయి. ఇది చాలా అవసరమైన సౌకర్యం" అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## అన్నా క్యాంటీన్ క్షుణ్ణంగా పరిశీలించిన టిడిపి శ్రేణులు



**గాజువాక పెన్ పవర్, డిసెంబర్ 27 :**పేదల పక్షాన 5 రూపాయలకే కడుపునిండా అన్నం పెడుతున్న అన్న క్యాంటీన్ ని సందర్శించారు .అక్కడ ప్రతి ఒకరు కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నాం, అలాగే వృద్ధులకు, వికలాంగులకి ఇంకా మంచి సేవలు అందిస్తున్న అన్నా క్యాంటీన్ సిబ్బందితో పాలు పంచుకోవడం జరిగింది, అలాగే ఒక సోదరుడితో మీకు ఇక్కడ భోజన సదుపాయాలు ఎలా ఉన్నాయి, అని అడిగితే ఆ వికలాంగు సోదరుడు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు దేవుడు తో సమానం, వంద కాలాలపాటు ఆరోగ్యంగా ఉండాలని, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు పది కాలాలపాటు ఆందరికి తోడుగా నిరంతరం గాజువాక అభివృద్ధి తో పాటు మాలాంటి పేదవారు పక్షాన గాజువాక శాశ్వత శాసనసభ్యుడుగా ఉండాలంటూ ఆ భగవంతుడు కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలంటూ చాలా సంతోషం వ్యక్తం చేశారు, సంక్షేమం, అభివృద్ధి, తో పాటు రాబోయే నూతన సంవత్సరానికి రాష్ట్రంలో పేద ప్రజల కొరకు కార్మికుల కొరకు ఇంకా ఎన్నో అన్న క్యాంటీన్ ఓపెన్ చేస్తున్నందుకు అక్కడున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు .

## కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమం పరుగు:ఎమ్మెల్యే పల్లా



**గాజువాక: పెన్ పవర్ , డిసెంబర్ 27:**కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుంది అని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,నగర మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు.గ్రేటర్ విశాఖను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.జీవీఎంసీ 70 వ వార్డు,శ్రీనివాస నగర్ లో సుమారు 6.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ ఉరుకూటి చశీదుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు చట్టి గోపి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే,మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.ప్రజల అవసరాలకు తగ్గట్టుగా పనులు చేస్తున్నామని అన్నారు.విశాఖ నగరం అన్ని రంగాల్లో దూసుకుపోతుశీదని ఇందుకు ఇటీవల వరుసగా అవస్తున్న పెద్ద పెద్ద సంస్థలే కారణమని అన్నారు.ప్రతి వార్డును మోడల్ గా తీర్చిదిద్దేశీదుకు చర్యలు చేపట్టామని తెలిపారు.కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,వార్డు నాయకులు కొయిలాడ శంకరరావు,ఆదారి రామకృష్ణ,కృష్ణంరాజు,జెడ్సి శేషాద్రి,మురళీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం :ఏ ఐ వై ఎఫ్ తీవ్ర విమర్శలు

- జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి
- నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి




**విశాఖ, దక్షిణం ,పెన్ పవర్,డిసెంబర్ 27:** నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ఎన్నికల సమ యంలో హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నా ఆ హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందని అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వైఎఫ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కెంగువ అచ్చుత రావు తీవ్రంగా విమర్శిం చా రు.ని రుద్యోగ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరస నగా శనివారం మద్దిలపాలెం ఏయూ ఆర్చ్ వద్ద ఏ ఐ వై ఎఫ్× ధ్వర్యంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించ డంలో ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపిం చారు. నిరుద్యోగులకు నిధులు లేవని చెప్పే ముఖ్యమంత్రి, అమరావతి ఆవకాయ ఫెస్టివ ల్‌కు రూ.5 కోట్లు, సోషల్ మీడియా ప్రచారాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం అన్యా యమని మండిపడ్డారు.

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని గొప్పగా ప్రకటించిన ప్రభుత్వం, డిసెంబర్ 19 నెలల్లో ఎన్ని ఉద్యోగాలు కల్పించిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలో బీసీ, ఎస్సీ వర్గాల నిరుద్యోగు లు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటివరకు ఒక్క రుణం కూడా మంజూరు కాలేదని తెలిపారు. 202526 సంవత్సరానికి సంబంధించిన స్వయం ఉపాధి రుణ పథకాల ను తాత్కాలికంగా నిలిపివేశామని బీసీ కార్పొరే షన్ అధికారులు వెల్లడించారని చెప్పారు.

తక్షణమేరాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ భృతి చెల్లించడంతో పాటు, రుణాలను మంజూరు చేసి యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే, జనవరి నెలలో పెద్ద ఎత్తున యువకులను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మధు రెడ్డి, కెల్లా రమణ, రాజు, మురళి, లక్ష్మణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31నే పింఛన్ల పంపిణీ

- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,డిసెంబర్ 27 :** సామాజిక పింఛన్దిదారులకు రాష్ట్రప్రభుత్వం నూతన సంవత్సర కానుకను ప్రకటించింది. జనవరి 1కి బదులుగా ఒక రోజు ముందుగా ఈ నెల 31నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ళకు వచ్చి పింఛన్లను అందజేస్తారని తెలిపారు. డిసెంబర్ నెలకు గాను నగదు 30వ తేదీన బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగు తుందని, సంబంధిత సచివాలయ సిబ్బంది నగదు విత్‌డ్రా చేసుకొని పింఛన్ల పంపిణీకి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

# వార్తల్లో విశ్వసనీయత ఉంటేనే విలువ

- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు
- ఎస్సీఆర్డబ్ల్యూఏ గాజువాక యూనిట్ సభ్యులకు డైరీలు, స్వీట్లు పంపిణీ



**గాజువాక : పెన్ పవర్,డిసెంబర్ 27** పాత్రికేయులు రాసే వార్తలు విశ్వసనీయత ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే వార్తలను ప్రజలు విశ్వసిస్తారని ఆయన చెప్పారు. వార్తల్లో విశ్వసనీయత కోల్పోతే పాత్రికేయుడు లేదా ఆ సంస్థకు విలువ తగ్గిపోతుందని ఆయన హెచ్చరించారు. నూతన సంవత్సర ఆగమనాన్ని పురస్కరించుకుని స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గాజువాకలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్సీఆర్డబ్ల్యూఏ డైరీ – 2026 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిజమైన వార్తలను అందించాలని ఆయన సూచించారు. తప్పుడు వార్తలు సమాజం పై తీవ్ర ప్రభావం చూపిస్తాయని ఆయన ఆందోళన అన్నారు. ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభం గా ఉన్న పాత్రికేయులు సమాజానికి వెన్నుముక గా నిలవాలని పిలుపు నిచ్చారు. ఆ దిశగా స్మార్ట్ సిటీ రిపోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృషి చేయాలని సూచించారు. పారిశ్రామిక కేంద్రానికి కేంద్ర బిందువుగా ఉన్న గాజువాకలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. స్మార్ట్ సిటీ రిపోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ గడచిన దశాబ్ద కాలంగా పాత్రికేయుల సంక్షేమం కోసం తమ సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం సహా పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తూ విలువలతో కూడిన పాత్రికేయులు తయారు చేయడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నట్లు అశోక్ చెప్పారు. అనంతరం ఎస్సీఆర్డబ్ల్యూఏ గాజువాక యూనిట్ సభ్యులకు అతిథులు చేతుల మీదుగా డైరీలు ,స్వీట్లు పంపిణీ అనంతరం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును అసోసియేషన్ సభ్యులు దుస్సాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్, గాజువాక టీడీపీ ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు ,గాజువాక టీడీపీ మహిళ ఉపాధ్యక్షురాలు కోరుకొండ పద్మ, స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి కర్రి సత్యనారాయణ , ఉపాధ్యక్షురాలు శిరీష, సెక్రెటరీ వసంత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి నియోజకవర్గంలో పశుపోషణకు భారీ ప్రోత్సాహం

- రూ.2.23 కోట్లతో 112 పశువుల షెడ్ల ప్రారంభం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 27 :**రైతాంగం ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యం గా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమ లు చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివా సరావు తెలిపారు. ఆనందపురం మండలం ఎల్.వి.పాలెం గ్రామంలో రూ.2 లక్షల వ్యయం తో నిర్మించిన పశువుల షెడ్‌ను శనివారం ఆయ న ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాడి పరిశ్రమ ద్వారా గ్రామీణ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం పశువుల షెడ్ పథకానికి శ్రీకారం చుట్టిందన్నా రు. ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతు లకు ఒక్కో పశువు షెడ్‌కు గరిష్టంగా రూ.2 లక్ష ల వరకు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు.భీమిలి నియోజకవర్గ పరిధిలోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి రూరల్ మండలాల్లో మొత్తం 112 పశువుల షెడ్ల నిర్మాణానికి రూ.2.23 కోట్ల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు.

పశువుల మేత పెంపకానికి అవసరమైన విత్త నాలు, ఎరువులపై నూరు శాతం సబ్సిడీ అం దిస్తున్నామని, ఈ అవకాశాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జానకి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, బమ్మిడి ఉమ, లొడగల వెంకట్రావు, తమ్మిన అప్పలరా జు, లొడగల వెంకట రమణ, తారక్ తదితరులు పాల్గొన్నారు.

## సృష్టి వరల్డ్ స్కూల్లో రెండవ రోజు ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



**కూర్మన్నపాలెం: పెన్ పవర్, డిసెంబర్ 27:**ఇగ్నిటియా 2025 క్లైమినేషన్ ఎస్ టి ఈ ఎమ్ ఇన్ యాక్షన్ మైండ్స్ ఇన్ మోషన్‌అనే థిమ్ తో ఇగ్నిటియా 2025 రెండవ రోజు ఎగ్జిబిషన్ యొక్క గొప్ప ముగింపుగా గణితం మరియు సైన్స్ ప్రాజెక్టులు, డిజైన్ థింకింగ్ సవాళ్లు మరియు విద్యార్థుల నేతృత్వంలోని వినూత్న పరిష్కారాల స్ఫూర్తిదాయక ప్రదర్శనను గుర్తించింది. ఈ ప్రదర్శనలు అభ్యాస ప్రదేశాల గుండా నడిచిన ప్రతి విద్యార్థిలో ఉత్సుకత, సృజనాత్మకత మరియు లోతైన మేధోమథనాన్ని రేకెత్తించాయి.

2వ రోజు విద్యార్థిని విద్యార్థులను ఉత్తేజపరచడమే కాకుండా, సందర్శకులు మరియు ఉపాధ్యాయుల మనస్సులను ఉత్తేజపరిచాయి, ఇది ఈవెంట్‌కు మించి పెరుగుతూనే ఉంటుంది.

ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ఆకర్షింపదగ్గ ముఖ్యమైన ప్రదర్శనలు ఇగ్నిటియా 2025 రెండు రోజుల కార్యక్రమం 1వ రోజు రీకాల్ మరియు మొత్తం ప్రభావం 2వ రోజు అంతటా ప్రదర్శించబడిన 300+ ప్రదర్శనలు, సైన్స్, గణితం మరియు అనువర్తిత డొమైన్‌లను కవర్ చేస్తాయి 1వ రోజు 100+ సైన్స్ ప్రదర్శనలు, జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం మరియు ఇంటర్ డిసిప్లినరీ లెర్నింగ్ ప్రాంతాలు 250+ విద్యార్థి ప్రదర్శనకారులు ప్రాజెక్ట్‌లతో సహా రెండు రోజులలో చురుకుగా పాల్గొన్నారు, బలమైన సంభావిత స్పష్టత మరియు ప్రదర్శన నైపుణ్యాలను ప్రదర్శించారు.

1వ రోజు 250+ శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. లోతైన భావన అవగాహన

స్పష్టమైన డాక్యుమెంటేషన్ మరియు బ్యాకెండ్ చార్ట్‌లు

సూత్రాలు మరియు అనువర్తనాలను వివరించడంలో విశ్వాసం రెండు రోజులలో 1 నుండి 10వ తరగతి వరకు 2000+ మంది విద్యార్థులు సందర్శించిన ప్రయోగాత్మక సైన్స్ అభ్యాసం అనుభవపూర్వక మరియు అనువర్తన-ఆధారిత అభ్యాసాన్ని నిర్ధారించే మోటరైజ్డ్, క్రియాత్మక మరియు పని నమూనాలను ప్రదర్శించారు డిజైన్ ఆలోచన, సమస్య పరిష్కారం మరియు పాఠ్యపుస్తక భావనల నిజ జీవిత అనువర్తనంపై బలమైన ప్రాధాన్యత సైన్స్, గణితం మరియు ఎటిఎల్ బృందాలచే అంకితమైన సహకారం మరియు అమలు, నిర్ధారిస్తుంది సున్నితమైన సమన్వయం మరియు ప్రభావవంతమైన అభ్యాస అనుభవాలు

విద్యార్థులు ఏమి అభ్యసించారని ప్రీ-ఎగ్జిబిట్ లెర్నింగ్ । 3-రోజుల స్టెమ్ వర్క్‌షాప్ ప్రభావం

ప్రదర్శనకు ముందు 3-రోజుల ఇంటెన్సివ్ వర్క్‌షాప్ నిర్వహించబడింది

2000+ విద్యార్థులకు గ్రౌండ్‌వర్క్ లెర్నింగ్‌లో పాల్గొనడానికి సమాన అవకాశం ఇవ్వబడింది, వీటిలో ఇవి ఉన్నాయి:

వర్క్‌షీట్‌లను సిద్ధం చేయడం

భావాలను గమనించడం మరియు డాక్యుమెంట్ చేయడం

250+ స్టెమ్ ప్రదర్శనల నుండి అభ్యాసాలను రికార్డ్ చేయడం

విద్యార్థులకు అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ శిక్షణ ఇచ్చింది, వారి ఇగ్నిటర్లు మరియు ఉత్ప్రేరకాలను సులభతరం చేసేవారు మద్దతు ఇచ్చారు

వర్క్‌షాప్ వీటిని నిర్ధారించింది ప్రదర్శనకు ముందు భావన సంసిద్ధత, ప్రదర్శన సందర్శనల సమయంలో అర్థవంతమైన నిశ్చితార్థం,అభ్యాసం, పరిశీలన మరియు అనువర్తనం మధ్య బలమైన కొనసాగింపు, సైన్స్ మరియు గణితం అంతటా మోటారు చేయబడిన, క్రియాత్మకమైన మరియు పని చేసే నమూనా,డిజైన్ ఆలోచనా దశల స్పష్టమైన ప్రదర్శన, సమస్య గుర్తింపు,ఆలోచన మరియు ఆవిష్కరణ, సాంకేతికత యొక్క అనువర్తనం,స్కేలబుల్ మరియు ఆచరణాత్మక పరిష్కారాలు డాక్యుమెంటేషన్, బ్యాకెండ్ చార్ట్‌లు మరియు భావన వివరణపై బలమైన ప్రాధాన్యత

మొదటి రోజు పునశ్చరణ । సైన్స్ ఎగ్జిబిషన్

జీవశాస్త్రం । జీవ శాస్త్రాలు

మానవ శరీర వ్యవస్థలు, కీలక అవయవాలు, క్రియాత్మక ఊపిరితిత్తుల నమూనాలు మరియు అభిజ్ఞా శాస్త్ర ప్రదర్శనలు

రోజువారీ జీవితం మరియు శ్రేయస్సుకు అనుసంధానించబడిన శరీర నిర్మాణ శాస్త్రం మరియు శరీరధర్మ శాస్త్రాన్ని నేర్చుకోవడం,భౌతిక శాస్త్రం । చలనం, కాంతి, విద్యుత్, విద్యుదయస్కాంతత్వం & అవగాహన, పెరిస్కోప్, పిన్‌హోల్ కెమెరా, న్యూటన్ కలర్ డిస్క్, దృష్టి నిలకడ, ఆప్టికల్ భ్రమలు విద్యార్థులు ప్రతిబింబం, వక్రీభవనం, చలనం, విద్యుత్ మరియు విద్యుదయస్కాంతత్వం మరియు దృశ్య అవగాహనను విశ్వాసంతో వివరించారుఇంటర్ డిసిప్లినరీ & అప్లైడ్ సైన్స్

బహుళ సైన్స్ డొమైన్‌లను ఏకీకృతం చేసే నమూనాలు

ఆవిష్కరణ మరియు ప్రయోగం ద్వారా వాస్తవ-ప్రపంచ సమస్య పరిష్కారం కీలక నిర్ణయాలుఇగ్నిటియా 2025

అభ్యాసం పాఠ్యపుస్తకాలను దాటి నిజ జీవిత అనువర్తనంలోకి మారింది విద్యార్థులు ఆలోచనాపరులు, ఆవిష్కర్తలు మరియు వివరణకర్తలుగా ఉద్భవించారు

సమాన అవకాశ అభ్యాసం ప్రతి బిడ్డ ప్రతి భావనను అన్వేషించేలా చేసింది ఎస్ టిఈఎమ్ విద్య కేవలం ఒక సంఘటనగా కాకుండా కొనసాగుతున్న మనస్తత్వంగా రూపాంతరం చెందింది

ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పి.సుశీలా రాణి హర్షం వ్యక్తం చేసి అభినందించారు,

## 87వ వార్డ్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం



**కూర్మన్నపాలెం : పెన్ పవర్, డిసెంబర్ 27:**జివియంసి 87వ వార్డు పరిధి తిరుమల నగర్ లో కొత్తగా పైపలైన్ లు వేయుటకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తిరుమలానగర్ లో వాటర్ పైప్ లైన్ లీక్ అవ్వడం వల్ల జీవీఎంసీ వాటర్ వృధాగా పోవడం జరుగుతుందిని దీనివల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని రోడ్ క్రాసింగ్ ప్రదేశాలలో కొత్తగా ఎమ్ ఎస్ పైపలైన్ వేయుటకు 18లక్షల 80వేల రూపాయల జీవీఎంసీ నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్, బెల్లంకొండ రాజన్ రాజు ఆనంద్ కుమార్,కణితి ఈశ్వరరావు, మల్లా రాము,కడుపుట్ల శ్రీను, జాన్ రమేష్,భాగ్యలక్ష్మి,దాలయ్య, ఏటియన్ మూర్తి,కళ్యాణ్ చెక్రవర్తి, విశ్వేశ్వరరావు, పరమానందం, సన్యాసిరావు, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, జీవీఎంసీ వాటర్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు కాఫీ రైతులకు అండగా జీసీసీ : రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 27:**అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు మండలం మోదపల్లి పంచాయతీ మోదపల్లి గ్రామంలో కాఫీ రైతుల అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కాఫీ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి రైతు తప్పనిసరిగా జీసీసీ ద్వారానే కాఫీని విక్రయించాలని సూచించారు. జీసీసీ ద్వారా కిలో పార్చ్మెంట్ కాఫీకి రూ.450, చెర్రీ కాఫీకి రూ.270, రోబస్టా చెర్రీ కాఫీకి రూ.170 ధరలు చెల్లిస్తున్నామని తెలిపారు.

అరకు ప్రాంత గిరిజనులు పండించిన కాఫీకి అంతర్జాతీయ మార్కెట్లో గుర్తింపు తీసుకురావడంలో జీసీసీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. గిరిజన రైతులు ఆర్థికంగా బలపడేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాఫీ కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలంటూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, టీడీపీ యువ నాయకులు త్రినాధ్, మురళి, మల్లేష్, జీసీసీ మేనేజర్లు, జీసీసీ కాఫీ పులింగ్ సిబ్బంది, కాఫీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంజీవని కే జీ హెచ్

సేవ్ - కే జీ హెచ్ :ప్రియాంక దండి

**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 27:** ఉత్తరాంధ్ర పేద ప్రజల సంజీవని కే జీ హెచ్,రోజుకి సుమారు 2500 మందికి పైగా ఓపి నమోదు అవుతారని, 20 పైగా పెద్ద ఆపరేషన్లు అవుతాయని, నేను గతంలో పలు మార్లు కే జీ హెచ్ కి వెళ్ళాను, అక్కడ పరిస్థితులు చూసి బాధకలిగి సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జేడీ ఫౌండేషన్ ద్వారా " సేవ్ కే జీ హెచ్ " నినాదంతో సుమారు జేడీ ఫౌండేషన్ మరియు లిటిల్ హాండ్స్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా 10 లక్షల రూపాయలతో కే జీ హెచ్ లో పలు వార్డులలో మరమ్మత్తు పనులు చెప్పటామని కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి తెలిపారు. పలువులు వ్యాపార ప్రముఖులు మా ద్వారా ఆసుపత్రికి ఫ్యాన్లు, లైట్లు, రోటరీ క్లబ్ సహకారంతో 70 వీల్ చైర్లు అందించామని ఆమె తెలిపారు, ఆర్ ఓ ప్లాంట్ మరమ్మతు చేసాము, పాత్ర ఇండియా వారు 5 లక్షల విలువ చేసే పరికరాలు ప్రసూతి విభాగానికి తమ సి ఎస్ ఆర్ నిధులతో అందించారు, అప్పటి కలెక్టర్ మల్లికార్జున స్పందించి,తమ నిధులు 50 లక్షలు కేటాయించి ఐసీయూ నవీకరించారు. కే జీ హెచ్ లో ఉన్న సమస్యలను అప్పటి ప్రభుత్వ సలహాదారుడు (నాడు-నేడు) కి, ప్రస్తుత తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ అకునూరి మురళి దృష్టికి తీసుకువెళ్లగా మా సహకారంతో అప్పటి కే జీ హెచ్ సూపరింటెండెంట్ మైథిలితో మాట్లాడి కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేయగా ఆసుపత్రి పై నివేదిక తయారు చేసి పంపారు వెంటనే అప్పటి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించి ఆసుపత్రి అభివృద్ధికి 600 కోట్లు ఆమోదించారు, అమలు కావడంలో జాప్యం జరగడంతో ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం జరిగిపోయిందని,అప్పటి శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుత కేంద్ర విమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు కూడ మేము చేపట్టిన కార్యక్రమంలో పాల్గొని, జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మేము చేసిన పని అభినందించి, నాకు కే జీ హెచ్ పై బాధ్యత ఉంది, మా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే కే జీ హెచ్ ని అభివృద్ధి చేస్తామని హామి ఇచ్చారు, ఇప్పుడు ఆ బాధ్యత కేంద్రమంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు మరియు ప్రస్తుత స్థానిక శాసనసభ్యుడు వంశీ కృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ తీసుకొని నిధులు తీసుకువచ్చి కే జీ హెచ్ లో సిదిలావస్థలో ఉన్న భవనాలు తొలగించి నూతన భవనాలు నిర్మించే బాధ్యత తీసుకోవాలని ప్రియాంక ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.



## రజకరత్న ఎం అంజయ్య వర్ధంతి పురస్కరించుకొని ఘన నివాళులు



**గాజువాక :పెన్ పవర్, డిసెంబర్ 27:** ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ విశాఖ జిల్లా చైర్మన్ పాతపట్నం రామ్మోహన్ ఆధ్వర్యంలో రజక రత్న డాక్టర్ ఎం అంజయ్య నాలుగో వర్ధంతి సందర్భముగా రజక భవన్ మాధవధార విశాఖపట్నంలో నివాళులు అర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు అయిన పొన్నాడ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సభలో అంజయ్య రజక జాతికి చేసిన సేవల్ని కొనియాడుతూ ఈరోజు రజకుల ఫెడరేషన్ ఏర్పడడానికి ఆయన చేసిన కృషి వల్లే ఏర్పడిందని. రజకుల పేద కుటుంబాలకు అనేక సంక్షేమ పథకాలతో పాటు అనేక జీవోలు తీసుకొచ్చారని, ముఖ్యంగా రజకులు ఎస్సీలో చేర్చడానికి ఆయన అనేకసార్లు ఢిల్లీ ,హైదరాబాద్ వెళ్తూ ప్రధాన మంత్రులను, ముఖ్యమంత్రులను కలవడం జరిగింది. రజకులను ఎస్సీలో కలపడం తన జీవిత ఆశయమని అని అనేవారు అని పొన్నాడ మోహన్ రావు చెప్పడం జరిగిందని,. ఈరోజు ఆయన మన మధ్యలో లేకపోవటం వలన మన రజక జాతికి తీరని లోటు అని అన్నారు. ఈ సభలో ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుడు రాము మాస్టర్ మరియు అనేకమంది రజక సభ్యులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన చోడి వెంకట పట్టాభిరామ్.



**వన్ టౌన్ పెన్ పవర్ డిసెంబర్ 27** విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమింపబడిన చోడి వెంకట పట్టాభిరామ్ నీ. 31 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. బత్తిని నవీన్ కుమార్. మర్యాదపూర్వకంగా కలిసి. సాలువ కప్పి. శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో. వార్డు కో క్లస్టర్ ఇంచార్జ్. పల్లా నగేష్ .ఆర్జీ రాజేష్. పి అప్పలరాజు. బి రమాదేవి. పి సాయి లక్ష్మి. కే శంకర్. వి లావణ్య. వెంకట్రావు. పి శ్రీను మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎక్కువ బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలి, అలసత్వం వహించిన వారిపై చర్యలు.



- పి 4 అంశాలపై జిల్లా నోడల్, స్పెషల్ అధికారులతో సమీక్షా.
- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,డిసెంబర్ 27:** జిల్లాలో బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని, వారి యొక్క ఆర్థిక పరిస్థితిలు,మౌళిక వసతులు కల్పన, జీవన పరిస్థితిలను మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సూచించారు. శనివారం క్యాంపు ఆఫీస్ నుండి వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలతో ౼4 పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ బంగారు కుటుంబాలను మార్గదర్శి లతో అనుసంధించాలన్నారు. మార్గదర్శిలు దత్తత తీసుకున్న బంగారు కుటుంబాలకు సంబంధించిన సచివాలయాల పరిధిలో అనుసంధాన సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశాల్లో విజయవంతమైన మార్గదర్శి బంగారు కుటుంబాల అనుసంధాన విజయగాథలను చర్చించాలన్నారు. జిల్లా పరిధిలో ఉన్న ప్రతి సచివాలయం నుండి ౼4 పథక విజయగాథలను తయారు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనుటలో ముందు ఉండాలన్నారు. గుర్తించిన బంగారు కుటుంబాలకు ఆర్థికపరమైన, ఆర్థికేతరమైనటువంటి అవసరాలను గుర్తించి ప్రతి సచివాలయం పరిధిలో గ్రామ పరిధిలో విలేజి యాక్షన్ ప్లాన్స్ సిద్ధంచేసి ఉంచాలన్నారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనుటలో వెనుకబడిన మండలాలు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకం కాబట్టి అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని దత్తత తీసుకోవడం లో పురోగతి సాధించని మండల ప్రత్యేక అధికారులు,మండల అభివృద్ధి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫండ్ అండ్ నీడ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్య సామర్థ్యాలు పెంపొందించుటకు, మౌలిక వసతులను కల్పించుటకు, వారి యొక్క ఆరోగ్యం మెరుగుపరుచుటకు చేపట్టవలసిన కార్యక్రమాలపై ప్రతిపాదనలు తయారుచేసి ఫన్ అండ్ నీట్ పోర్టల్ నందు నమోదు చేయాలన్నారు. ౼4 పథకం అమలుపరచుటలో ప్రభుత్వం రూపొందించిన ఎస్ఓపిలను అందరూ తప్పక పాటించాలన్నారు.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐ టి డి ఏ పిఓ స్మరణ రాజ్, చింతూరు ఐ టి డి ఏ ఇంచార్జ్ పివో శుభం నోక్వాల్ , అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్,ఇంచార్జి ఆర్డీవో, పి 4 నోడల్ అధికారి, డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, డిఆర్డిఎ పిడి వి మురళీ, రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు,గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ప్రణాళిక అధికారి పి. ప్రసాద్, పాడేరు ఐటిడిఏ ఏపివో వెంకటేశ్వర్లు పలువురు మండల ప్రత్యేక అధికారులు, మండల రెవెన్యూ అధికారులు , మండల అభివృద్ధి అధికారులు తదితరులు ఉన్నారు.

## జనవరి 4న ముడసర్లోవ పార్క్‌లో వన సమారాధనకు ఎమ్మెల్యే వంశీకి ఆహ్వానం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 27 :** కార్మిక, కర్మాగార, బాయిలర్స్ & వైద్య బీమా సేవల శాఖ రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ శివాజీపాలెం క్యాంప్ కార్యాలయానికి విచ్చే యగా, జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్య క్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికా రు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ జనవరి 4న ముడసర్లోవ పార్క్‌లో నిర్వహించనున్న శెట్టిబలిజ, యాత, గౌడ, శ్రీశయన, ఈడగ వర్గాల ఆత్మీయ కలయికలో భాగమైన వన సమారా ధన కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ని స్వయంగా ఆహ్వా నించారు. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రి కను ఆయన ఎమ్మెల్యేకు అందజేశారు. మంత్రి పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీని వాస్ పుష్పగుచ్ఛం అందజేసి సాలువతో సత్క రించి మర్యాదపూర్వకంగా అభినందించారు. అనంతరం బీసీ కులాల సంక్షేమానికి సంబం ధించిన పలు ముఖ్య అంశాలపై ఇరువురి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది.

ఈ కార్యక్రమంలో గీత కులాలకు చెందిన పెద్దలు, అభిమానులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విభిన్న ప్రతిభావంతులకు సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించాలి.

- ఎబిలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ విశాఖపట్నం వారి ద్వారా విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు అందజేత
- జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు , పెన్ పవర్,డిసెంబర్ 27:** విభిన్న ప్రతిభావంతులకు సమాజంలో సముచిత స్థానం కల్పించాలని జిల్లా కలెక్టర్ వారు ఆకాంక్షించారు . శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఎబిలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ విశాఖపట్నం వారి ద్వారా పాడేరు మండలం కె కుమ్మర పుట్టు గ్రామానికి చెందిన బి సన్యాసమ్మ వీల్ చైర్, బి శాంతి వీల్ చైర్, కె.విజయ్ కుమారి వారికి కృత్రిమ పాదం ఉపకారణాలు పంపిణీ చేశారు. కుమ్మరి పుట్టు గ్రామానికి చెందిన వినీత( రెండు సంవత్సరాలు) తొందరగా కోలుకోవడానికి జిల్లా కేంద్రం ద్వారా పౌష్టికాహారం, ఫిజియోథెరపీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శారీరక అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి కృత్రిమ ఉపకరణాలు, పౌష్టికాహార లోపంతో శారీరక ఎదుగుదల లోపంతో బాధపడుతున్న పిల్లలకు మన పాడేరు జిల్లా కేంద్ర ఆసుపత్రి ప్రాంగణంలో రీ హెబిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా శారీరక మానసిక ఎదుగుదల లోపంతో బాధపడుతున్న చిన్నారులకు ఫిజియోథెరపీ, న్యూట్రిషన్ సపోర్టు అందించడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ ఉపకరణాలు అందించడం జరుగుతుందన్నారు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎబిలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ డైరెక్టర్ యు దిలీప్ పాత్రుడు, కౌన్సిలర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్న సమారాధన



**గాజువాక: పెన్ పవర్, డిసెంబర్ 27**

గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో గురబిల్లి శ్రీ కిరణ్, జ్యోత్స్న, ఆర్య, కార్మిక, కింతల తారకేశ్వరరావు, రమావతి, అవినాష్,అనిత, శ్రియ, కాశీ సాధన వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ డిసెంబర్30 తేదీ మంగళవారం నుండి జనవరి 03 తేదీ శనివారం వరకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనములు అత్యంత వైభవంగా మంగళవారం ఉదయం 3 గంటల నుండి దర్శనాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారని ఆలయ కమిటీ తెలియజేసింది.ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఆలయ ప్రధాను అర్చకులు ఏం. భాస్కరాచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకములు నిర్వహించారు. ప్రతి శనివారం అన్నమయ్య గీతాలాపన చేస్తున్న లాభాల దుర్గాప్రసాద్, భవాని ఈకార్యక్రమంలో పెంటకోట నాగేశ్వరరావు, హనుమంత్ కొండలరావు, తుంపాల వెంకటేష్, చిన్న సూర్యకుమారి,పెంటకోట రాజు,ఉషారాణి,లక్ష్మమ్మ,హిమాజా,పద్మ,కాంతమ్మ ,హిమాజా, చిట్టెమ్మ ,చిన్నమ్మ,ఉషారాణి ,సత్యవతి, రమణమ్మ, మంగమ్మా మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## కోనా ఆదిత్య వర్ధన్ కుటుంబాన్ని పరామర్శించిన పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**పాడేరు, పెన్ పవర్, డిసెంబర్ 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల గ్రామానికి చెందిన కోన ఆదిత్య వర్ధన్(15)ఈరోజు తెల్లవారు జామున పాడేరు ప్రాంతీయ హాస్పిటల్ లో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొన్న శాసన సభ్యులు వైఎస్సార్ సీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు గ హాస్పిటల్లో వెళ్లి వారి యొక్క కుటుంబానికి పరామర్శించి కుమారుడు కోల్పోయి దుఃఖంతో ఉన్నా వారి యొక్క తల్లికి మరియు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు

ఈ కార్యక్రమంలో జి మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారుద

## నూతన భవనం ప్రారంభించిన ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం డిసెంబర్ 27.పెన్ పవర్.** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఉద్యోగుల సముదాయం.భవనం శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్.కురుపాం నియోజకవర్గం కురుపాం కేంద్రంలోని శివన్నపేట వద్ద ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయుల క్వార్టర్స్ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.60 కోట్ల నిధులు మంజూరు చేసింది.ఈ నేపథ్యంలో శనివారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఏకలవ్య పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.ఉపాధ్యాయులకు వసతి సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ సిబ్బంది భవన నిర్మాణం చేపట్టడం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కద్రక కళావతి,మండల కన్వీనర్ కె.వి.కొండయ్య,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్,నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి,మాజీ ఎంపీపీ రమణమూర్తి,సుబ్బలక్ష్మి,మంజువాణి,స్థానిక ప్రజాప్రతినిధులు,విద్యాశాఖ అధికారులు,పాఠశాల సిబ్బంది,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న దారకొండలో హిందూ మహా సమ్మేళనం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దారకొండ పంచాయతీ కేంద్రంలో ఈనెల 29న జరగనున్న హిందూ మహా సమ్మేళనానికి స్థానిక నిర్వాహకులు విస్తృత ప్రచారం చేపట్టారు. దారకొండ, సీలేరు, దుప్పులవాడ, గుమ్మిరేవుల గాలికొండ, అమ్మవారి దారకొండ, రంపచోడవరం డివిజన్, పాతకోట, గుర్తేడు పంచాయతీలలో మైక్ ద్వారా ఆటో ప్రచారం జరుగుతోంది.కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో, 100 సంవత్సరాల ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ సమ్మేళనం నిర్వహించబడుతుంది.కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, దేశం మరియు ధర్మం కోసం ప్రసంగాలు ఉంటాయి. హిందూ బంధువులు సమ్మేళనంలో పాల్గొని దీన్ని విజయవంతం చేయాలని, జాగ్రుతంగా ఉండాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# సింహాద్రి క్షేత్రంలో మిన్నంటిన ధనుర్మాస శోభ

**భక్తిశ్రద్ధలతో 12వ రోజు 'తిరుప్పావై' ఉత్సవం**

**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 27 :** సింహాద్రి అప్పన్న పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి సన్నిధిలో ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం 12వ రోజున గోదాదేవి రచించిన తిరుప్పావై పాశుర పఠనం, ప్రత్యేక పూజలు మరియు పల్లకి సేవ కన్నులపండువగా నిర్వహించారు. 12వ పాశురం కనై ఇళం కట్రు ఎరుమై విశిష్టత ఆలయ స్థానాచార్యులు టి.పి. రాజగోపాల్ గారు 12వ పాశురమైన "కనై ఇళం కట్రు ఎరుమై..." యొక్క అంతరార్థాన్ని భక్తులకు వివరించారు.

ఈ పాశురంలో గోదాదేవి తన మరొక చెలికత్తెను మేల్కొల్పుతుంది. పాడిపంటలతో తులతూగే నందగోకులంలో, దూడల కోసం ఆవుల పొదుగుల నుండి పాలు వాటంతటవే ప్రవహించి ఇల్లంతా తడిసిపోతున్నా.. భగవత్ ధ్యానంలో మునిగి నిద్రిస్తున్నావా? అని ప్రశ్నిస్తుంది. భగవంతుని కృప వర్షంలా కురుస్తున్నప్పుడు, అలసత్వాన్ని వీడి ఆ పరమాత్ముని నామస్మరణ చేయాలని, సత్సంగం ద్వారానే మోక్షం సిద్ధిస్తుందని ఈ పాశురం మనకు బోధిస్తుంది.

ఆలయ ప్రధాన అర్చకుల పర్యవేక్షణలో తెల్లవారుజాము నుండే స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధనలు నిర్వహించారు. గోదాదేవి అమ్మవారికి విశేష అర్చనలు, నైవేద్యాల సమర్పణ జరిగింది.



ఆలయ పర్యవేక్షణ అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. పాశుర పఠనం అనంతరం, సర్వాంగ సుందరంగా అలంకరించిన గోదాదేవి అమ్మవారిని పల్లకిలో ఉంచి బేడా మండపంలో ఊరేగించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ పల్లకి సేవను చూసి భక్తులు పులకించిపోయారు. 'గోవింద.. గోవింద..' నామస్మరణతో సింహాద్రి శిఖరం మారుమోగింది.

# సురవరం,గరికబంధ గ్రామాల్లో మంచినీటి సదుపాయం ప్రారంభం



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, డిసెంబర్ 27:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లకవరపేట పంచాయతీకి చెందిన సురవరం, గరికబంద గ్రామాల్లో పంచాయితీ మరియు ఎంపీపీ నిధుల ద్వారా స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్రప్రసాద్ బోరుకు మోటార్ ఏర్పాటు చేసి మంచినీటి సదుపాయం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.బోరుకు మోటార్ ద్వారా గ్రామాల ప్రజలకు శుభ్రమైన, సరిపడా నీటి కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ కు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చింతపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులకు అక్రిడేషన్ కమిటీ లో చోటు

- కె అప్పలరాజు సివిఆర్ న్యూస్
- షేక్ ఖాసిం వల్లి విశాలాంధ్ర





**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 27:-**
అక్రిడేషన్ కమిటీలో చింతపల్లి చెందిన కుందురు అప్పలరాజు సివిఆర్ న్యూస్, షేక్ ఖాసిం వల్లి విశాలాంధ్ర చోటు దక్కడం శుభపరిణామమని చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దేశెట్టి సతీష్ అన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పనిచేసే పాత్రికేయులకు గుర్తింపు రావడం గత రెండు దశాబ్దాలకు పైగా పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న వార్తల పరంగా తాను పని పూర్తి న్యాయం చేసిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. శ్రమించే తత్వం, తాను ఎంచుకున్న వృత్తి పట్ల అంకితభావంతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి ముఖంగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.
అలాంటి కృషికి గుర్తింపు గా వారు అభిప్రాయపడ్డారు.

# టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి గా రమణ.

**కూటమి ప్రభుత్వంలో శ్రమించిన కార్యకర్తలకు సముచిత స్థానం**

**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 27:-** తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించడం సంతోషకరమైన విషయమని టీడీపీ నాయకుడు గెమ్మెల రమణ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలం లోని పెద బరడ పంచాయతీ పెదగొంది గ్రామానికి చెందిన పి వీ టీ జీ తెగ కు చెందిన తనకు తెలుగుదేశం పార్టీ లో అరకు పార్లమెంట్ కార్యదర్శి గా చోటు కల్పించడం ఆనంద దాయకమన్నారు. పనిచేసే వారికి గుర్తింపు నిచ్చే పార్టీ టీడీపీ అన్నారు. కులమతాలకు అతీతంగా పనితనాన్ని బట్టి అవకాశం కల్పించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. పీ వీ టీ జీ తెగ కు సముచిత స్థానం కల్పించి కూటమి ప్రభుత్వం తనను అరకు పార్లమెంట్ కార్యదర్శి గా నియమించడం ద్వారా ఆ విషయాన్ని మరోమారు నిరూపితం చేసిందన్నారు. ఇందుకు గాను టీడీపీ జాతీయ అధ్యక్షుడు , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,.ఐటీ శాఖ మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ బాబు, పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు పోలుపర్తి గోవింద్ లకు ఈ సందర్భంగా ఆయన



కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీఎన్జీవో అరకు యూనిట్ అధ్యక్షుడిగా ఎం భద్రయ్య ఏకగ్రీవం



**అరకులోయ పెన్ పవర్ 27:**ఏపీఎన్జీవో సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు యూనిట్ అధ్యక్షుడిగా ఏం భద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జనరల్ సెక్రెటరీగా గోవిందరావు ఎన్నుకోబడ్డారు భద్రయ్య( మెడికల్ డిపార్ట్మెంట్) మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు ఉద్యోగులకు సంబంధించిన ఎన్నో సమస్యలు ఉన్నాయని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని చెప్పారు ఉద్యోగుల సంక్షేమమే నా ప్రథమ ప్రాధాన్యత అని భద్రయ్య తెలిపారు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చోరవ సూపాలన్నారు ప్రభుత్వంతో సామరస్య పూర్వక సంబంధాలు నెలకొల్పుతోమన్నారు అపరిస్కృత సమస్యలకు త్వర లోనే పరిష్కారం చూపుతామని వెల్లడించారు ఏపీఎన్జీవో సంఘం ప్రతిష్టను మరింత పెంచుతామన్నారు ఈ పదవి బరువు కాదు ఇదొక బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో అబ్జర్వర్ కిషోర్ ఎలక్షన్ ఆఫీసర్ ఎస్.సంజీవరావు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు

# దొగ్గపేట ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం



**శృంగవరపుకోట, పెన్ పవర్, డిసెంబరు 27 :**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) ఆధ్వర్యంలో శృంగవరపుకోట మండలం దొగ్గపేట మండల ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటి, వాటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జియో వ్యవస్థాపకుడు బి. రామకృష్ణ మాట్లాడుతూ, బాల్యదశ నుంచే పిల్లల్లో పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన కలిగించడం ఎంతో అవసరమన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులని, వారు పర్యావరణాన్ని ప్రేమించేలా తయారైతే భవిష్యత్తు మరింత సురక్షితంగా ఉంటుందన్నారు.
పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ చెట్లు నాటడమే కాకుండా వాటిని పెంచే బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. చెట్లు మనకు స్వచ్ఛమైన గాలి, వర్షాలు, ఆరోగ్యాన్ని అందిస్తాయని తెలిపారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.హెచ్. సురేష్ కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని అన్నారు. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రకృతితో మమేకమయ్యేలా పిల్లలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యన్. ప్రసాద్, ఆర్. సాయిగీత, ఎ. ప్రభాష్ పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# కాకినాడ కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం 'రెవెన్యూ క్లినిక్'

**డిసెంబర్ 29 నుంచి పీజీ ఆర్ ఎస్ లో ప్రత్యేక నిర్వహణ**

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 27:**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా, రెవెన్యూకు సంబంధించిన అర్జీలను పరిష్కరించేందుకు ఇకనుంచి 'రెవెన్యూ క్లినిక్' ను ప్రత్యేకంగా నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు తెలిపారు.ఈ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం డిసెంబర్ 29, నుంచి ప్రతి సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాల్‌లో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), తహసీల్దారులు పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన రెవెన్యూ సంబంధిత అర్జీలను పరిశీలించి పరిష్కారం చూపుతారని పేర్కొన్నారు.
కావున రెవెన్యూకు సంబంధించిన సమస్యలు కలిగిన అర్జీదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కలెక్టర్ తరపున జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు ప్రకటన విడుదల చేశారు.

# మాకవరపాలెంలో 'సంకల్పం' కార్యక్రమం

- గంజాయి రహిత సమాజం కోసం 600 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ



**మాకవరపాలెం, పెన్ పవర్, డిసెంబర్ 27 :**గంజాయి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా పోలీసులు మాకవరపాలెంలో శనివారం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. "సంకల్పం" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో భారీ ర్యాలీ చేపట్టి మత్తు పదార్థాల దుష్పరిణామాలపై చైతన్యం కలిగించారు.
అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తమరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా నిర్వహించిన అవగాహన సదస్సులో తమరం హైస్కూల్, మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల, అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాల కారణంగా యువత భవిష్యత్తు ఎలా నాశనం అవుతుందో ప్రత్యేక వీడియోల ద్వారా చూపించారు.
విద్యార్థులందరితో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, సమాజాన్ని మత్తు పదార్థాల ముప్పు నుంచి కాపాడేందుకు తమ వంతు పాత్ర పోషిస్తామని పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు.
అనంతరం తమరం గ్రామం నుంచి మాకవరపాలెం మెయిన్ జంక్షన్ వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు.
"వద్దు వద్దు గంజాయి వద్దు" వంటి నినాదాలతో విద్యార్థులు ప్రజలను చైతన్యపరుస్తూ ముందుకు సాగారు. మత్తు పదార్థాల రహిత సమాజ స్థాపనకు ప్రజలందరూ సహకరించాలని కోరుతూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు.
ఈ సందర్భంగా సీఐ రేవతమ్మ మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సర్కిల్‌కు చెందిన ఎస్సైలు రాజారావు, రామారావు, రుషికేష్, పోలీస్ సిబ్బంది, పాఠశాలలు, కళాశాలల అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రేఖపల్లి జంక్షన్,వద్దవాహనాలు తనిఖీ

**-ఎస్.ఐ.సంతోష్,కుమార్,పోలీసు సిబ్బంది.**

**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.28**
మండలంలోని రేఖపల్లి,వి.ఆర్.పురం జంక్షన్, వద్దశనివారం వి.ఆర్.పురం ఎస్.ఐ.సంతోష్, కుమార్,పోలీసు సిబ్బంది.వాహనాలు తనిఖీ చేశారు.ఈసందర్భంగా వి.ఆర్.పురం ఎస్.ఐ. సంతోష్,కుమార్,మాట్లాడుతూ మండలంలోని వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్,లు కలిగి ఉండాలని,వాహనాలలోప్రయాణికులను పరిమి తికిమించిఎక్కించరాదని,ప్రధానరహదారులపైన వాహనాలనునడిపేటప్పుడు వాహనదారులు తగు జాగ్రత్తలుతీసుకోవాలని,వాహనదారులకుచూసిం చారు. ఈకార్యక్రమంలోఎస్.ఐ.సంతోష్,కుమార్,




పోలీసుసిబ్బంది.వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల లో స్ట్రెస్ మరియు మైండ్ ఫుల్ నెస్ పై వర్క్ షాప్.

**ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి.**



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 27:-**చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 29,30 తేదీలలో స్ట్రెస్ మరి మైండ్ ఫుల్ నెస్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి తెలిపారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ లో ప్రధాన భక్తులుగా డి సుబ్బారావు, బాలకృష్ణ పాల్గొంటారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు సౌజన్యంతో అలాగే పిఎం ఉషా ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం పి ఎం ఉష కో ఆర్డినేటర్ డాక్టర్ . రమణ, చింతపల్లి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మినుముల శ్రీనివాస పాత్రుడు కోఆర్డినేటర్ ఐ రవీంద్ర నాయక్ లతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వర్క్ షాప్ మెంబర్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా ఆమె తెలిపారు.

# జనార్ధనస్వామి దర్శించుకున్న సీహెచ్‌సీ సూపరింటెండెంట్ దంపతులు.




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27;**నవజనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన స్వామి వారిని ధనుర్మాసం శనివారం సందర్భంగా ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి (సీహెచ్సీ) సూపరిండెంట్ డాక్టర్ శివశంకర్, డాక్టర్ అనూష దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు సాదర స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు డా.శివశంకర్ దంపతులను సత్కరించారు. పురాతన ఆలయాన్ని సందర్శించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.

## దండు సాయి ఆకాష్ వర్మ మెమోరియల్ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 27:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామం లో శనివారం 10వ రాష్ట్ర స్థాయి దండు సాయి ఆకాష్ వర్మ మెమోరియల్ నెట్ బాల్ పోటీలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన, జెండా వందనం, సాయి ఆకాష్ వర్మ ఆత్మశాంతి మైదానంలో మార్చ్ ఫాస్ట్ ద్వారా ఘనంగా ప్రారంభించారు.
ఎమెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, ఈ పోటీలు సుబ్రమణ్యం వర్మ, సుజాతమ్మ దంపతులు ఏర్పాటు చేసినవి అని పేర్కొన్నారు. నెట్ బాల్‌లో ప్రతిభ చూపి అకాల మరణానికి గురైన సాయి ఆకాష్ వర్మ స్మారకార్థంగా ఈ పోటీలు నిర్వహించబడ్డాయని,క్రీడాకారులకు కుల, మత, ప్రాంతీయ భేదాలు ఉండకూడదని, మట్టిలో మాణిక్యాల్లా క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో వెలుగొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, గుత్తుల రాంబాబు, కొప్పిశెట్టి ప్రసాద్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 13 జిల్లాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులను ప్రోత్సహిస్తూ నిర్వాహకులు ఈ బృహత్తరమైన పోటీలను ఘనంగా నిర్వహించారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 27 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు 12 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,20,860 అన్నదాన విరాళాల ద్వారా రూ. 61,519, కేశ ఖండన ద్వారా రూ. 3,000 తులాభారం ద్వారా రూ. 300, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 19,035, మొత్తం రూ. 2,04,714 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు మూడు వేల రెండు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ మొయిళ్ళ సంధ్య, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ సామగ్రి పంపిణీ.

- వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27;**ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్లను అందిస్తుందని వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ అధినేత ఈదల చినబాబు అన్నారు. శనివారం ఆలమూరు మండలంలోని పెనికేరు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ స్టవ్, నిండు సిలిండర్, రెగ్యులేటర్, పైపు, బాండ్లను వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీస్ వారు 16 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ రాజు పాల్గొని స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు స్వయంగా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఈదల చిన్నబాబు మాట్లాడుతూ, ఉజ్వల యోజన పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఉచితంగా గ్యాస్ సిలిండర్ సహా అవసరమైన సామగ్రి అందించబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల గ్యాస్ స్కీమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గ్యాస్ సామగ్రిని పొందిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పథకం తమ కుటుంబ జీవితాల్లో పెద్ద మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు. మహిళల ముఖాలలో ప్రత్యేకమైన సంతోషం కనిపించగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావులకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గొడవర్తి సూర్య భాస్కరరావు, జనసేన గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గోపు గోపాలకృష్ణ, కొమిశెట్టి రఘు,కొమ్ము నారాయడు, గన్ని రామన్న చౌదరి, కుడుపూడి కొండ, గుత్తుల శ్రీకృష్ణ, మేకా రామన్న , వంటిపల్లి సురేష్, కోన శ్రీనివాస్(దత్తుడు),పంచాయతీ కార్యదర్శి అయ్యన్న,లబ్ధిదారులు, హెచ్.పీ గ్యాస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం

- 18 నెలల్లో 287 మందికి కారుణ్య నియామకాలు
- రైతులకు వ్యవసాయ కనెక్షన్లలో జాప్యం లేకుండా చర్యలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**విశాఖ దక్షిణం పెన్ పవర్, డిసెంబర్ 27 :**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి సంపూర్ణ కట్టుబాటుతో పనిచేస్తోం దని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ సీ.ఓఈఈటీ భవనంలో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈపీడీసీఎల్ ఉన్నతాధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు చెందిన 34 మంది అర్హులకు కారుణ్య నియామక పత్రాలను మంత్రి అంద జేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో ఇప్పటివరకు మొత్తం 287 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. ఉద్యోగ నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలు స్తుందని, వారికి జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.
విద్యుత్ రంగంలో సమగ్ర సంస్కరణలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని మంత్రి గుర్తు చేశారు. సమర్థత, పారదర్శకత, వినియోగదారుల సంక్షేమమే లక్ష్యంగా ఈ సంస్కరణలు కొనసాగుతున్నా యని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ ఆశయమని తెలిపారు. సౌరశక్తిని ప్రోత్సహిస్తూ గతంలో విద్యుత్ లేని గ్రామాలు, గిరిజన ప్రాంతాలకు వెలుగులు నింపిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. విని యోగదారులపై అదనపు భారం మోప కుండా విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ ధ్యేయ మని, ఇప్పటికే 13 పైసల టారిఫ్ ట్రూ–డౌన్ సాధించామని మంత్రి వివరించారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజని మంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన రైతులకు సకాలంలో విద్యుత్ సరఫరా జరిగేలా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.
ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలో అమలు చేస్తున్న ఆర్‌డీఎస్ఎస్ పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఫేజ్1 పనులను వేగంగా పూర్తి చేసి ఫేజ్2కు వెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. పనుల నాణ్యత, గడువులపై కఠిన పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. అలాగే మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా నిర్మిస్తున్న కొత్త సబ్‌స్టేషన్ల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మార్చి 2026 నాటికి 60కి పైగా సబ్‌స్టేషన్లు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని అధికారులు మంత్రికి వివరిం చారు. దీనివల్ల విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడి అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం చేపట్టి రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్ల సంఖ్య పెంచాలని మంత్రి అధికారులను ఆదేశించారు. స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.
మానవ తప్పిదాల నివారణపై కఠిన చర్యలు విద్యుత్ శాఖలో మానవ తప్పిదాల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణ కోసం ఈపీడీసీఎల్ అధికారులు అభివృద్ధి చేసిన కొత్త యాప్ వివరాలను సీఎండీ పృథ్వీ తేజ్ మంత్రికి వివరించారు. ఈ యాప్ ద్వారా ప్రమాదాలను తగ్గించడంతో పాటు ఉద్యోగుల భద్రతను మెరుగుపరచవచ్చని తెలిపారు. వినియోగదారుల కేంద్రంగా పనిచేస్తూ సేవల నాణ్యతను పెంచాలని, పారదర్శకతతో ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, పి. విష్ణుకుమార్ రాజు, సంస్థ డైరెక్టర్లు టి.వి. సూర్యప్రకాష్, ఎస్. హరిబాబు, సీజీఎంలు, ఎస్ఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల అధిక వినియోగం వల్ల భూసారం పై ప్రభావం

### నందరాడ ఆర్ ఎస్ కే, పిహెచ్సి, అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 27:**రాజానగరం మండలం నందరాడ ప్యాక్ సొసైటీ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలలో నిర్వహిస్తున్న సేవలు, పనితీరు గురించి సిబ్బందితో వివరంగా సంభాషించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఎరువులు ఎక్కువగా వినియోగిస్తే అధిక దిగుబడులు వస్తాయన్నది కేవలం అపోహ మాత్రమేనని, వాస్తవంగా ఉపయోగం కంటే భూమికి నష్టం ఎక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎరువుల అధిక వినియోగం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులకు ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల వినియోగాన్ని తగ్గించి, మేలైన దిగుబడులు సాధించేందుకు సూక్ష్మ పోషకాలు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. డ్రోన్ టెక్నాలజీని గ్రూపులుగా సమర్థవంతంగా వినియోగిస్తే ఎరువుల ఖర్చు తగ్గి మంచి దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. నందరాడ పీహెచ్‌సీలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో నిర్వహిస్తున్న వైద్య సేవలు, పని భారం, కార్యకలాపాలు, రికార్డుల నిర్వహణ పై ప్రశ్నించడం జరిగింది. అనంతరం నందరాడ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ కీర్తి చేకూరి అక్కడి చిన్నారులతో మమేకమయ్యారు. పిల్లల పేర్లు, వారి యొక్క స్నేహితుల వివరాలు వారి నుంచి తెలుసుకుంటూ వారిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆటలు ఆడించి, పిల్లలు ఆలపించిన జాతీయ గీతాన్ని విని ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారుల్లో ఆసక్తి పెంచే క్రమంలో వినూత్నంగా ఆలోచిస్తూ వారికి తగిన ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. ఈ తనిఖీలలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు, జిల్లా సహకార అధికారి ఎం. వెంకట రమణ, రాజానగరం తహసిల్దార్ దేవి , ఇతర సమన్వయ శాఖల సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా. -ముదునూరి మురళీకృష్ణంరాజు



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 27:** నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. ప్రత్తిపాడు మండలం వెంకటనగరం గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మాదాసు శివ కొంతకాలంగా కాలికి గాయంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ముదునూరి మురళీకృష్ణంరాజు శనివారం మాదాసు శివను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలియజేసారు. ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడు ఏనుగు మార్నిబాబు,వైస్సార్సీపీ నాయకులు వెలుగుల రాజుబాబు,ముప్పిడి నూకరాజు,బైపా దొంగబ్బాయి, ముప్పిడి సత్యనారాయణ, మరిపిరెడ్డి శ్రీను,కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,యాళ్ల ఏసు,వైఎస్ఆర్సిపి నాయకులు,ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో లక్ష తులసీ పూజ



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27;**ధనుర్మాసం సందర్భంగా చింతలూరు శ్రీ నూకాంబికా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరీ స్వామివారి ఆలయ సముదాయంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శనివారం లక్షతులసి అర్చన నిర్వహించారు. బ్రాహ్మణ సంఘంబ ప్రెసిడెంట్ పెద్దింటి శ్రీనివాసు,కూచిభోట్ల నాగేంద్ర కుమార్, పాలంకి నరసింహ రావు, గూడూరి వేంకట రమణ మూర్తి బ్రహ్మత్వంలో బ్రాహ్మణ పెద్దల సహకారాలతో ఈ లక్ష తులసీ పూజా కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వేదపండితులు రాళ్ళపల్లి శర్మ ఆధ్వర్యంలో స్వామి వారి దివ్య కళ్యాణం జరిపారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## షిర్డీ సాయి విద్యార్థులకు ఎమ్మెల్యే బండారు అభినందనలు



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27;** క్లాట్–2026 (కామన్ లా అడ్మిషన్ టెస్ట్)లో ప్రతిభ కనబరిచిన ఆలమూరు మండలం చెముడులంక శ్రీ షిర్డీ సాయి విద్యా సంస్థలకు చెందిన ఈశ్వర్ విద్యాలయ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులను శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. ఈ కళాశాలలో హ్యూమానిటీ ( సోషల్ సైన్స్) చదువుతున్న ఏడుగురు విద్యార్థినులు లక్షలాది మందితో పోటీ పడి జాతీయ లా యూనివర్సిటీలలో చదువుకోవడాని అర్హత సాధించారు. గ్రామీణ ప్రాంతంలో ఈ మహిళా కళాశాల ప్రారంభిన మూడు సంవత్సరాల నుంచి ఇటువంటి ఫలితాలు సాధించడానికి కృషి చేస్తున్న విద్యాసంస్థల అధినేత ఉమారాణిని ఎమ్మెల్యే బండారు అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులలో కె.నవ్య ఫణి శ్రీ (పలివెల),జి.షైనీ ప్రియా (నర్సిపూడి),డి. భాను శ్రీ (దుళ్ళ),ఎండి తసీన్ (రావులపాలెం),ఎస్.చైతన్య (వాడపల్లి),టి.హరిత (మూలస్థానం),ఎం మనస్విని(ఆలమూరు)లు ఉన్నారు.

## సురవరం,గరికబంధ గ్రామాల్లో మంచినీటి సదుపాయం ప్రారంభం



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, డిసెంబర్ 27:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లకవరపేట పంచాయతీకి చెందిన సురవరం, గరికబంద గ్రామాల్లో పంచాయితీ మరియు ఎంపీపీ నిధుల ద్వారా స్థానిక సర్పంచ్ కంకిపాటి వీరేంద్రప్రసాద్ బోరుకు మోటార్ ఏర్పాటు చేసి మంచినీటి సదుపాయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు. బోరుకు మోటార్ ద్వారా గ్రామాల ప్రజలకు శుభ్రమైన, సరిపడా నీటి కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ కు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం జాయింట్ సెక్రటరీగా నేతల విజయ్ కుమార్ ఎన్నిక

**పెన్ పవర్ ఉంగుటూరు । నవంబర్ 27:**ఏలూరు జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం ఎన్నికలు శనివారం ఏలూరులో ఘనంగా నిర్వహించారు. సంఘ గౌరవ అధ్యక్షులు వి.జి.ఎం.ఆర్ కృష్ణారావు, మాజీ అధ్యక్షులు పగడం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా వై.యు.యం. సూర్యకుమార్, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా డి. శ్రీనివాస్ చౌదరి ఎన్నికయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులుగా యం.ఎస్.ఇ.జి.యన్.వి వెంకట్రావు, కె.వి.ఎల్ తనూజ, యన్. మణి కుమారి బాధ్యతలు చేపట్టారు. జనరల్ సెక్రటరీగా బి.హెచ్. కృష్ణంరాజు, కోశాధికారిగా పి. ధర్మ గోవిందు ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా నేతల విజయ్ కుమార్ (నారాయణపురం పంచాయతీ అభివృద్ధి అధికారి), ఆర్. కుమార్ ఎన్నికయ్యారు. సెక్రటరీలుగా ఆర్. సాయికృష్ణ, పి. రవీంద్రబాబు, ప్రచార కార్యదర్శులుగా ఐ. గౌతమి దుర్గ, శ్రీ వి. వెంకట ధర్మారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పంచాయతీ అభివృద్ధి అధికారుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com